www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 72 | సోమవారం | 12 జనవరి 2026 | పేజీలు : 04 వెల ₹5



శరీర ఉపరితలంపై కదిలే చైతన్యం ఉద్దీపనలు, ఇది ఆనందాన్ని కలిగి స్తుంది. చైతన్యం కుంచించుకు పో యినప్పుడు, బాధ మరియు బాధ యొక్క అనుభూతి పుడుతుంది. బాధ అనేది చైతన్యం యొక్క సం కోచం లేదా సంకోచం.చైతన్యం శరీ రం గుండా పరిమిత మార్గాల్లో క దులుతున్నప్పుడు, ఆనందం అను భవించబడుతుంది. ఉద్దీపనలను పదేపదే ఆస్వాదించడం వల్ల జడ త్వం మరియు నీరసం ఏర్పడు తుంది. తరచుగా వంట చేసేవారు తమ సొంత ఆహారాన్ని ఆస్వాదిం చరు. ఒకే సంగీత భాగాన్ని వినడం వల్ల ఆకర్షణ కోల్పోతుంది, లైంగిక పరిశ్రమలోని వ్యక్తులు లైంగికతను ఆస్వాదించరు. ఉద్దీపనలను గమ నించినట్లయితే, స్పృహ విస్తరిస్తుం ది మరియు శాంతిగా మారుతుంది. అవగాహనతో ఉద్దీపనలు వాటి ప్రాముఖ్యతను కోల్పోతాయి; అవి ఉన్నా లేకపోయినా తేడా లేదు. సూర్యుడు ఉన్నప్పుడు, కొవ్వొత్తి వెలిగించబడిందా లేదా అనేది తేడా లేదు. అన్ని ఆనందాలు కేవలం ఉ ద్దీపనలేనని మరియు మీరు ఉద్దీ పనల కంటే ఎక్కువ అని గ్రహిం చడం స్వేచ్ఛను తెస్తుంది.నొప్పి అ నేది విస్తరించాలని మరియు స్వే చ్ఛగా మారాలని కోరుకునే స్పృహ తప్ప మరొకటి కాదు. స్వేచ్ఛ అనేది ప్రాథమికంగా ఉద్దీపనల కోరిక నుం డి విముక్తి. నొప్పి శాశ్వత స్థితి కా దు. చైతన్యం యొక్క సహజ ధోర ణి విస్తరించడం, ఆనందంగా మా రడం. నీటి సహజ ధోరణి క్రిందికి ప్రవహించడం, గాలి సహజ ధోరణి ఒత్తిడిలో ఉండకపోవడం లాగా, చైతన్యం యొక్క సహజ ధోరణి విస్తరించడం మరియు ప్రశాంతంగా ఉండటం. నిద్రలేమితో బాధపడు తూ ఎలా నిద్రపోవాలో మర్చిపో యిన వ్యక్తిలాగే, మనలో చాలామం ది శాంతి మరియు ఆనశీదంలో ఉం డటం మర్చిపోయాము.

- గురు దేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ

## వలసవారసత్వంతో పాతుకపోవద్దు



### సోమనాథ్ ఓ విజయగాథ!

ప్రపంచానికి భారత్ శక్తిని, స్ఫూర్తిని చాటుతుంది

సోమనాథ్ శౌర్యయాత్రలో ప్రధాని మోడీ ఉద్ఘాటన

వలస వారసత్వంలో పాతుకుపోవద్దని హితవు

ఈ వేడుక గతానికి, భవిష్యత్తు వారధిగా అభివర్ణన

బానిస మనస్తత్వంతో ప్రాముఖ్యతను విస్మరించారు

చరిత్రను చెరిపేసేందుకు కుట్రలు జరిగాయన మోడీ

వైభవంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్

04



## మరో అన్వేషణకు కౌంట్ డౌన్

### ఇస్రో మరో ప్రయోగం..

పీఎస్ఎల్వీ- సీ62 లాంచ్‌కు కౌంట్‌డౌన్

నేటి ఉదయం 10.18 గం.లకు నింగిలోకి

రోదసీలోకి ఈఓఎస్-ఎన్ 1 ఉపగ్రహం

షార్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

04



### కేంద్రం ఆదేశం ఎక్స్ ఆచరణ

3500 పోస్టుల బ్లాక్..

600 ఖాతాలు డిలీట్

కేంద్రం ఆదేశాలకు

'ఎక్స్' చర్యలు

.. వివరాలు 4లో




### కాశ్మీర్‌పై తగ్గేదే లేదు

లష్కరే ఉగ్రవాది సైఫుల్లా కసూరి ప్రగల్భాలు

కశ్మీర్ విషయంలో వెనక్కి తగ్గేదే లేదని హెచ్చరిక

భారత్ మెరుపు దాడుల్లో ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమైనట్లు అంగీకారం

.. వివరాలు 4లో



### వెనుజులాపై ట్రంప్ ఎమర్జెన్సీ

వెనెజువెలా చమురు

ఆదాయంపై కీలక నిర్ణయం

.. వివరాలు 4లో

# ఇందిరమ్మ ఇళ్ళకు ఇకపై వారంవారి చెల్లింపులు

## లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చేస్తాం



### రాజకీయ అవసరాల కోసం ప్రజలను అయోమయానికి గురి చేయవద్దు

సింగరేణి కాలరీస్ అనేది అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ

కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పరంగా కృషి

ఇంట్లో న్యాయం చేయలేనోడు ప్రజలకేం చేస్తాడు..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ప్రజా దీవెన, గోదావరిఖని :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రతీవారం బిల్లు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. ఆదివారం రామగుండం కార్పొరేషన్‌లో రూ.175 కోట్ల విలువైన పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో

## అమ్మల జాతర ఆత్మగౌరవ ప్రతీక

### ప్రపంచానికి మేడారం జాతరను పరిచయం చేస్తాం

జాతర కోసం రూ. 251 కోట్లు వెచ్చిస్తున్నాం

ఈ నెల 15 కల్లా జాతరపనులు పూర్తి చేస్తాం

మేడారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





### మున్సి పోల్స్ లో బిఆర్ఎస్, కాంగ్రెస్ మద్యే పోరు

ఇంకా మూడేండ్లు ఉన్నాయి

ఇప్పటికైనా మంచి పనులు చెయ్..

సీఎం రేవంత్‌కు కేటీఆర్ హితవు

మునిసి'పోల్స్'లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మద్యే పోరు

రేవంత్ నిజాయితీగల మోసగాడు

హామీలు అమలు చేయాలంటే ఆయన బూతులు మాట్లాడుతున్నారు

దయనీయంగా మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల పరిస్థితి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు 3లో

పదేళ్లు తెలంగాణపై ఇష్టంతో పనిచేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 2014కు ముందు కరెంటు పరిస్థితి ఎలా ఉండేది.. కేసీఆర్ వచ్చాక ఎలా మారిందో గుర్తుతెచ్చుకోవాలని అన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో బండ్లగూడ మాజీ మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్‌కు కేటీఆర్ గులాబీ కండువా కాప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎస్ఎల్‌బిసి ఎట్టిపరిస్థితుల్లో పూర్తి



### సొరంగ పనుల సిబ్బందికి 25 శాతం అదనపు జీతాలు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఎస్ఎల్‌బీసీ నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సొరంగం తవ్వకాలకు ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నామని చెప్పారు.

3

## కొనసాగుతోన్నరహదారి రద్దీ



జాతీయ రహదారులపై కొనసాగుతున్న సంక్రాంతి రద్దీ

హైదరాబాద్-బెజవాడ హైవేలో వేలాది వాహనాలు

శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం రాత్రి 10 గంటల లోపు పంతంగి టోల్‌ప్లాజా దాటిన వాహనాలు 60 వేలకు పైనే..!

## త్వరలో టౌన్ తహసీల్దార్లు



కేబినెట్ ఆమోదంతో అదనపు అధికారుల నియామకం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరావు ప్రకటన


3

## ఎంఐఎం చీఫ్‌గా మహిళను ఎంపిక చేస్తారా

ఎన్నికల్లో ఎంత మంది మహిళలకు టికెట్లు ఇచ్చారు?

ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు బీజేపీ న్యాయం చేసింది

ఒవైసీకి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కౌంటర్



3

# త్వరలో టౌన్ తహసీల్దార్లు

## కేబినెట్ ఆమోదంతో అదనపు అధికారుల నియామకం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరావు ప్రకటన



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణలోని అధిక జనాభా ఉన్న పట్టణ ప్రాంతాల్లో పరిపాలనను వేగవంతం చేసేందుకు అదనపు తహశీల్దార్లను నియమించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. లక్షన్నర నుండి రెండు లక్షల జనాభా ఉన్న పట్టణాల్లో ఒకే ఎమ్మార్వోపై పనిభారం ఎక్కువగా ఉన్నందున, త్వరలోనే కేబినెట్ ఆమోదంతో అదనపు అధికారులను కేటాయిస్తామని తెలిపారు. పెద్దపల్లిలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కమిషన్ల కోసమే కాళేశ్వరం కట్టిందని, పేదల ఇళ్ల గురించి పట్టించుకోలేదని విమర్శించారు. భూముల సర్వేలు, ధరణి సమస్యలు, కుల ధ్రువీకరణ పత్రాలు, ఇతర ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రతిపాదనను త్వరలోనే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదించనున్నారు. తద్వారా పట్టణాల్లో పనుల భారం తగ్గి, సామాన్యులకు త్వరగా సేవలు అందుతాయి. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల వల్లే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే జోరు కొనసాగుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

### కేటీఆర్.. పగటి కలలు మానుకో

కేటీఆర్‌పై పొంగులేటి ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ బై ఎలక్షన్‌లో ప్రజలు చిత్తుగా ఓడించాక కూడా మున్సిపల్ ఎన్నికల్లో గెలుస్తామని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు వరుసగా బీఆర్ఎస్ ను ఓడించినా నిస్సిగ్గుగా మళ్లీ మున్సిపల్ ఎన్నికలను సెమీ ఫైనల్ అని మాట్లాడుతున్నారని అసలు బీఆర్ఎస్ అడ్రస్ ఎక్కడుందని విమర్శించారు. ఇంట్లో చిచ్చును ఇంటి ఆడబిడ్డకు న్యాయం చేయని కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా పగటి కలలు కంటూ అవాకులు చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. ఇకనైనా పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు.

# ఫాసిస్టు విధానాలతోనే మావోయిస్టుల హత్యలు

## ఆ రోజు అమరులైంది 14 మంది

## బస్తర్‌ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ సంచలన ప్రకటన

**ప్రజా దీవెన, భద్రాచలం :** దేశంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ తమ ఫాసిస్టు విధానాలతో ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టు పార్టీ సభ్యులను హత్య చేయిస్తోందని ఆరోపిస్తూ ఆ పార్టీ దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీ ప్రతినిధి గంగా ఆదివారం ఓ లేఖను విడుదల చేశారు. ఈ నెల 3న బూరుగులంక, గట్టపాడు అడవుల్లో జరిగిన కాల్పుల్లో కుంట ఏరియా కమిటీ ఇన్‌ఛార్జ్ వెట్టి మంగడు, ఏరియా కమిటీ కార్యదర్శి హితేష్, అదే రోజు బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగన్ పాడు అడవుల్లో పామేడు ఏరియా కమిటీ సభ్యుడు మడకం హుంగా దాదా, ఐతేను ఎన్‌కౌంటర్‌లో చంపారని ఆమె ఆరోపించారు. అమరులైన 14 మంది సభ్యులకు సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ తరఫున నివాళులు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ హత్యలను చేయిస్తోందని ఆరోపించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు అభివృద్ధి పేరుతో దేశ సంపదను, సహజ వనరులను కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తున్న వారిని హతమారుస్తున్నాయని ఆక్షేపించారు.

# కట్టమైసమ్మ ఆలయం వద్ద దారుణం..

### హిందూ సంఘాల ఆందోళన

**ప్రజా దీవెన, మల్కాజ్‌గిరి :** మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని సఫిల్‌గూడలో తీవ్ర కలకలం నెలకొంది. స్థానిక కట్టమైసమ్మ గుడి వద్ద ఒక ముస్లిం వ్యక్తి మలవిసర్జన చేస్తూ పట్టుబడటం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆలయ పవిత్రతను దెబ్బతీసేలా జరిగిన ఈ చర్యను గమనించిన స్థానిక భక్తులు, హిందూ సంఘాల నాయకులు అతడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు.

### ఆలయం వద్ద ఆందోళన..

ఈ ఘటన తెలిసిన వెంటనే భజరంగ్ దళ్, బీజేవైఎం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆలయం వద్దకు చేరుకుని నినాదాలు చేశారు. ఈ ఆందోళనకు బీజేపీ నేత భానుప్రకాశ్ నాయకత్వం వహించారు. ఆలయ పరిసరాల్లో జరిగిన ఘటనను హిందూ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. హిందూ ఆలయాల వద్ద కావాలనే కుట్రపూరితంగా అపచారాలకు పాల్పడుతున్నారంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఆలయాలను అపవిత్రం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దీని వెనుక ఉన్న కుట్రను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. హిందూ ఆలయాల వద్ద కావాలనే అపచారాలకు పాల్పడుతున్నారని, ఇది కుట్రలో భాగమని వారు ఆరోపించారు.

### నిందితుడు రోహింగ్యా అని అనుమానం..

మల విసర్జన చేసిన వ్యక్తి స్థానికుడు కాదని, అతను రోహింగ్యా అయి ఉండొచ్చని హిందూ సంఘాలు అనుమానం వ్యక్తం చేశాయి. ఈ ఘటనపై తీవ్ర ఉద్రిక్తత పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పరిస్థితి విషమించకుండా ఆలయ పరిసరాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు.

### నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు..

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడిపై విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. సంఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. కట్టమైసమ్మ ఆలయం వద్ద ఆందోళన కొనసాగుతోండటంతో పోలీసులు భారీ ఎత్తున బలగాలను మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరిస్థితిని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. హిందూ సంఘాల ఆందోళనతో ప్రాంతం కొంతసేపు ఉద్రిక్తంగా మారినప్పటికీ, ప్రస్తుతం పరిస్థితి పోలీసుల నియంత్రణలో ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇకపై వారంవారి చెల్లింపులు

మొదటి పేజీ తరువాయి



ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్లు, పట్టాలు, రెండు పడక గదుల ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కూడా హాజరయ్యారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో 600 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు. ఎమ్మెల్యే. మక్కాన్ సింగ్ నిరంతరం అభివృద్ధి కోసమే తపిస్తూ ఉంటాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిందన్నారు. ఈ ఇళ్ల కోసం రూ.22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టుగా వెల్లడించారు. స్థలం ఉన్నవారు.. ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5లక్షలు అందజేస్తోందని చెప్పారు. ప్రతీవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు బిల్లులు మంజూరు చేస్తామన్నారు. లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసే కొద్దీ నిధులు మంజూరు చేస్తామని భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు విడతలవారీగా విడుదల చేయనున్నట్టుగా స్పష్టం చేశారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. రామగుండం అభివృద్ధి కోసం, ప్రజల అవసరాల కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎల్లప్పుడూ పని చేస్తారని పేర్కొన్నారు. 'రామగుండంలో 800 మెగావట్ల థర్మల్ పవర్ ప్లాంట్ కోసం చర్యలు చేపడుతున్నాం. కొద్ది రోజుల్లోనే పవర్ ప్రాజెక్టు ప్రకటన చేస్తాం. రాజకీయ అవసరాల కోసం ప్రజలను అయోమయానికి గురి చేయవద్దు. రామగుండం ప్రాంతంలోని పరిశ్రమలు అందరికి ఉపయోగపడుతున్నాయి. రామగుండంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రాజెక్టులే తప్ప బీఆర్ఎస్ చేసింది ఏం లేదు' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి కాలరీస్ అనేది అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అని భట్టి విక్రమార్క చెప్పారు. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సింగరేణి మైనింగ్ కేవలం బొగ్గు ఉత్పత్తిలోనే కాదని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు కోటి రుపాయల ప్రమాద బీమా కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు. రామగుండం అభివృద్ధి ప్రత్యేక నిధులు కేటాయించి.. పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పరంగా కృషి చేస్తామన్నారు. 'గతంలో బీఆర్ఎస్ హయాంలో పురుగుల బియ్యం ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం అందిస్తోంది. పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశాం. పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం'.. అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.

### కేసీఆర్‌పై విమర్శలు

'తన ఇంట్లో న్యాయం చేయనోడు. ప్రజలకు ఏం చేస్తాడు' అని మాజీ సీఎం కేసీఆర్ ను ఉద్దేశించి డిప్యూటీ సీఎం విమర్శలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో స్కాములు దోపిడీలు తప్ప పేదవా డికి ఏమి చేయలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు కూడా ఆలోచించుకోవాలన్నారు.

# అమ్మల జాతర ఆత్మగౌరవ ప్రతీక

## ప్రపంచానికి మేడారం జాతరను పరిచయం చేస్తాం

### జాతర కోసం రూ. 251 కోట్లు వెచ్చిస్తున్నాం

### ఈ నెల 15 కల్లా జాతరపనులు పూర్తి చేస్తాం

### మేడారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ప్రజా దీవెన, మేడారం:** సమ్మక్క సా రలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదని, ఈ వేదు క తెలంగాణ గుండె చప్పుడు ఆత్మ గౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భ ట్టి విక్రమార్క మల్లు అన్నారు. స మ్మక్క సారలమ్మ జాతర విశిష్టత ను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపం చానికి చాటి చెప్పేలా శాశ్వత ని ర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన మే డారంలో జాతర పనులను మంత్రు లు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి జాతర ఏర్పాట్లపై సమీక్షించి తదుపరి మీ డియాతో మాట్లాడారు. ఆతరువాత అమ్మవారులను దర్శించుకున్నారు. ఈ జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్ర భుత్వం ఈ సంవత్సరం 260 కోట్లు ఖర్చు చేస్తుందని ఇందులో జాతర నిర్వహణ కోసం 150 కోట్లు శాశ్వ తంగా గుడి నిర్మాణ పనులకు గా ను రూ. 110 కోట్లు వెచ్చిస్తున్నట్టు వివరించారు. నిధుల ఖర్చు చే యా ల్సిన పనులు అన్ని విషయాలను మేడారంలో సమీక్షించి ఇక్కడికి ఇ క్కడే నిర్ణయాలు చేసినట్టు డిప్యూ టీ సీఎం మీడియాకు వివరించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి కాబో తున్నాయని తెలిపారు. ఇప్పటికీ జాతర పనులు సగటున 85శాతం పూర్తి చేశారు, మిగిలిన పనులు 15 వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. జాతర సందర్భంగా అవస ర మైన నిధులు విడుదల చేశాం, పూ ర్తి చేసిన పనుల కు 24గంటల్లో బి ల్లులు మంజూరు చేస్తున్నామని డి ప్యూటీ సీఎం అధికారులకు తెలి పారు. గతంలో జాతర నిర్వహణకు 75 కో ట్లు, 100 కోట్లు ఖర్చా చేస్తే తమ ప్రభుత్వం 2 60 కోట్లు ఖర్చుచేస్తుం దని తెలిపారు. ప్రధానంగా ఆరోగ్య, విద్యుత్ శాఖ అధికారులు జా తర పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని వీరితో పాటు యావత్ శాఖల సిబ్బంది అధికారులు జాత రను సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు.

# మేడారం.. జనసంద్రం

## వనదేవతల జాతరకు తరలివస్తున్న భక్తజనం

## సెలవుల దృష్ట్యా పెరిగిన భక్తజనం





**ప్రజా దీవెన, ములుగు :** సమ్మక్క-సారలమ్మ ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర. సంక్రాంతి పండుగ సెలవులు ప్రారంభం కావడంతో మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు భక్తులు ముందుగానే తరలివెళ్తున్నారు. దీంతో మేడారంలోని గద్దెల ప్రాంగణంతోపాటు జంపన్న వాగు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వాస్తవానికి జనవరి 28 నుంచి 31 వరకూ మహాజాతర కొనసాగనుంది. కానీ, అప్పటికి విపరీతమైన రద్దీని దృష్టిలో ఉంచుకొని వనదేవతలకు ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తులు జంపన్న వాగులో పుణ్యస్నానం ఆచరించిన తర్వాత సమ్మక్క-సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దె వద్దకు చేరుకొని పుసుకు, కుంకుమ సమర్పిస్తారు. అలాగే వనదేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) తూకంలో సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. మేడారం వైపు వేలాది వాహనాలు రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ములుగు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. వస్రా, తాడ్వాయి పాయింట్ల వద్ద అదనపు బలగాలను మోహరించారు. గతంలో తలెత్తిన ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులతోపాటు గద్దెల వద్ద క్యూలైన్లను పర్యవేక్షిస్తున్నారు. బస్టాండ్ తో పాటు ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా పోలీసులకు, వాలంటీర్లకు, అధికారులకు భక్తులు సహకరించాలని ఆలయ సిబ్బంది కోరుతున్నారు. ఆదివారం తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క మేడారాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

# ఎస్ఎల్‌బిసి ఎట్టిపరిస్థితుల్లో పూర్తి

## సొరంగ పనుల సిబ్బందికి 25 శాతం అదనపు జీతాలు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఎస్ఎల్‌బీసీ నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సొరంగం తవ్వకాలకు ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నామని చెప్పారు. ఎస్-ఎల్‌బీసీ సొరంగం పనుల పురోగతిపై ఆదివారం సెక్రటేరియట్‌లో మంత్రి ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్ సింగ్, సాగునీటి శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కల్నల్ పరిక్షిత్ మెహ్రా, సాగునీటి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా తదితర అధికారులు పాల్గొన్నారు. ఎస్ఎల్‌బీసీ పనుల పునఃప్రారంభం, సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్.. టీబీఎం స్థానంలో ఆధునిక పద్ధతిలో టన్నెల్ తవ్వకాలు చేపడుతామని, 9.8 కిలోమీటర్ల సొరంగం మార్గంపై ఎలక్ట్రో మాగ్నెటిక్ సర్వే పూర్తయిందని చెప్పారు. భూగర్భ పరిస్థితుల అంచనాకు సపోర్ట్ సిస్టం ఏర్పాటు చేశామన్నారు. సొరంగ మార్గం రెండువైపులా తవ్వకాలకు నిధులు మంజూరు చేశామని చెప్పారు. ప్రపంచంలోనే పొడవైన సొరంగ మార్గంగా ఎస్ఎల్‌బీసీ నిలవబోతోందన్నారు. ఈ సొరంగ మార్గం పనుల్లో క్షేత్రస్థాయి సిబ్బందికి 25 శాతం అదనపు జీతాలు ఇస్తామని అలాగే నిర్మాణ పనులపై ప్రతి సోమవారం సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండలో ఫ్లోరోసిస్ లేకుండా చేస్తామన్నారు.

# సచివాలయంలోనే ఒక పె ద్ద సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా నడుస్తోం ది

### మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్య



**ప్రజా దీవెన, హైదరాబాద్:** తెలంగాణలో ఇప్పుడు థియేటర్ల కంటే సచివాలయంలోనే ఒక పెద్ద సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా నడుస్తోందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రం లో అసలు ప్రభుత్వం ఉందా ఉంటే ఎవరి కంట్రోల్‌లో ఉంది అనే అను మానం ప్రతి ఒక్కరికీ కలుగుతోంద న్నారు. సినిమా రంగం గురించి ఆ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసి న వ్యాఖ్యలపై హరీష్ రావు తనదై న శైలిలో స్పందిస్తూ చేసిన కామెం ట్స్ ఆయన మాటల్లోనే..ఒకవైపు టికెట్ ధరలు పెంచుతూ జీవో బ యటికి వస్తుంది. మరోవైపు ఆశాఖ కు బాధ్యత వహించాల్సిన సినిమాటోగ్రఫీ మంత్రి గారేమో నాకు తె లియదు, నా ప్రమేయం లేదు, నా దగ్గరికి ఫైల్ రాలేదు, నాకు తెలువ దు అని నిస్సహాయంగా చేతులెత్తే స్తారు. శాఖ ఒకరిది. పెత్తనం మరొక రిది జీవో ఇచ్చేది ఇంకొకరు. సాక్షా త్తు ఒక క్యాబినెట్ మంత్రికి తెలియకుండానేఆయన శాఖలో ఇంత పెద్ద నిర్ణయం జరిగిపోతుంటే అ స లు ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ఎవరు. ముఖ్యమంత్రి అసలు మీరు న డు పుతున్నది సర్కారా, లేక సర్కస్ కంపెనీనా. టికెట్ల పెంపు విష యం లో హైకోర్టు మొట్టికాయలు వేసినా ఈ ప్రభుత్వ తీరు మారకపోవడం శోచనీయం. ఒక వైపు అసెంబ్లీ సా క్షిగా సొంత డబ్బా మరొక వైపు క్షేత్ర స్థాయిలో అడ్డగోలు నిర్ణయాలు. చె ప్పేదొకటి, చేసేది మరొకటి పేపర్లలో కలరింగ్ ఇచ్చేది ఇంకొకటి. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేది క గా ఏమని ప్రగల్భాలు పలికారు? నేను ఈ సీట్లో ఉన్నంత కాలం సి నిమా టికెట్ రేట్ల పెంపు ఉండదు, బెనిఫిట్ షోలు ఉండవు, ఎవరికీ స్పెషల్ ప్రివిలేజ్ ఇవ్వం అని మైకు పట్టుకొని ఊదరగొట్టినవ్. మరి ఇప్పుడు రాత్రికి రాత్రే జీవోలు ఎట్లా వచ్చినయ్ ఇప్పటికే మూడు సినిమాలకు అడ్డగోలుగా రేట్లు పెం చుతూ జీవోలు ఇచ్చారు. ఇవాళో రేపో మరో సినిమాకు కూడా జీవో ఇవ్వడానికి సిద్ధమయ్యారు. అసెం బ్లీలో అబద్ధాలు ఆడటం మీకు వె న్నతో పెట్టిన విద్య అని మాకు తె లుసు.. కానీ సినిమా టికెట్ల విష యంలో కూడా ఇంత నిస్సిగ్గుగా స భను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తా రా. ఇక సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి పరిస్థితి చూస్తే జా లేస్తోంది. ఒక పక్క హోం శాఖ జీవో ఇస్తుంది,విసినిమా మంత్రి ఏమో నాకు సంబంధం లేదు, నా దగ్గరికి ఎవరూ రాలేదు అంటారు. ఐటీ మం త్రిని నేనే సివిల్ ఏవియేషన్ మంత్రి ని నేనే అని ఈ మధ్య చెప్పుకున్న కోమటి రెడ్డి వెంకటరెడ్డి ఇపుడు ఉ న్న శాఖ తో తనకు సంబంధం లేద ని ఎందుకు అంటున్నారు. టిక్కెట్ల రేటు పెంపు సీఎం నిర్ణయమేనని కో మటి రెడ్డి చెప్పకనే చెపుతున్నారు. అంటే తెలంగాణలో సినిమా శాఖ కు మంత్రి ఉన్నట్టా లేనట్టా సంబంధి త శాఖ మంత్రికి తెలియకుండానే జీవోలు విడుదల అవు తున్నాయం టే ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ఎవరు. తెర వెనుక ఏ రాజ్యాంగే త ర శక్తి ఉంది. ఒక సినిమా రిలీజ్ స మయంలో దుర్ఘటన జరిగినప్పుడు నీతులు చెప్పారు, ఇప్పుడేమో య థేచ్ఛగా రేట్లు పెంచుతున్నారు. మం త్రికి తెలియకుండా పాలన సాగడ మేనా మీ ప్రజా పాలన అంటే. అసలు సినిమా రంగాన్ని ఒక పరి శ్ర మగా చూస్తున్నారా? లేక మీ రా జ కీయ కక్షలు తీర్చుకునే అడ్డాగా మా ర్చుకున్నారా? ఒక సినిమాకేమో అ ర్ధరాత్రి దాకా పర్మిషన్ ఇవ్వరు.. ఇం కో సినిమాకేమో రెండు రోజుల ముందే రాచమర్యాదలతో పర్మిషన్ ఇస్తారు. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అన్నందుకు ఒక హీరో సినిమాపై కక్ష గడతారు. మీ పేరు మర్చిపో యినందుకు ఇంకో హీరోని జైలుకు పం పిస్తారు. ఇప్పుడు మీకు నచ్చినోళ్లు అయి తే రూ. 600 టికెట్ రేటుకి పర్మిషన్ ఇ స్తారా. వారానికి వారం రోజులు రే ట్లు పెంచుకోవచ్చని రెడ్ కార్పెట్ వే స్తారా. రేవంత్ రెడ్డి పాలకుడు అనే వాడు పాలసీ తో ఉండాలి తప్ప, ప గతో ఉండకూడదు. గత పదేళ్లు కేసీ ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సినిమా పరిశ్రమను కంటికి రెప్పలా కాపాడుకున్నాం. ఎక్కడా వివక్ష చూ పలేదు. అందుకే ఇవాళ తెలుగు సినిమా ఆస్కార్ స్థాయికి ఎదిగింది. ప్రపంచం గర్వించేలా మన సినిమా లు తయారవుతున్నాయి. 50, 60 ఏళ్లుగా ఎంతోమంది కష్ట ప డి నిర్మించుకున్న ఈ పరిశ్రమ వా తావరణాన్ని మీ అహంకారంతో, మీ పిచ్చి చేష్టలతో, మీ పగ ప్రతీ కా రాలతో, మీ చిల్లర రాజకీయాలతో నాశనం చేస్తున్నారు. ప్రభుత్వ మం టే అందరినీ సమానంగా చూడాలి. ఒకరికి చుట్టం, మరొకరికి శత్రుత్వం ఉండకూడదు. సినిమా వాళ్లను కూ డా మీ రాజకీయాలకు వాడుకోవ డం సిగ్గుచేటు. ఇది ప్రజా పాలన కా దు.. ఇది మీ పాపిష్టి పాలన కు ప రాకాష్ట. మొన్న ఎన్నికల్లో ఓడిపోయి నేడు రాజ్యాంగేతర శక్తిగా ఎదిగి సినిమా టికెట్ల రేట్లను శాసిస్తున్న ఆ కనిపిం చని శక్తి ఎవరో. ఒక్కో సినిమాకు క మిషన్ల రూపంలో ఎన్ని కోట్లు వ సూలు చేస్తున్నారో, ఆ వివరాలన్నీ త్వరలోనే బయటపెడతాం. ఆ శాఖ మంత్రికి తెలియకుండా జరుగుతు న్న ఈ సినిమా రేట్ల కమిషన్ల దం దాపై గవర్నర్ దృష్టి సారించాలని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తు న్నామని పేర్కొన్నారు.

# మున్సిపోల్స్‌లో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే పోరు

## ఇంకా మూడేండ్లు ఉన్నాయి
## ఇప్పటికైనా మంచి పనులు చెయ్..
## సీఎం రేవంత్‌కు కేటీఆర్ హితవు
## మునిసి'పోల్స్'లో
## బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే పోరు
## రేవంత్ రెడ్డి నిజాయితీగల మోసగాడు
## ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే
## ఆయన బూతులు మాట్లాడుతున్నారు
## దయనీయంగా మారిన
## ఫిరాయింపు ఎమ్మెల్యేల పరిస్థితి
## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పదేళ్లు తెలంగాణపై ఇష్టంతో పనిచేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 2014కు ముందు కరెంటు పరిస్థితి ఎలా ఉండేది.. కేసీఆర్ వచ్చాక ఎలా మారిందో గుర్తుతెచ్చుకోవాలని అన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో బండ్లగూడ మాజీ మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్‌కు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లు తెలంగాణపై ఇష్టంతో పనిచేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 2014కు ముందు కరెంటు పరిస్థితి ఎలా ఉండేది.. కేసీఆర్ వచ్చాక ఎలా మారిందో గుర్తుతెచ్చుకోవాలని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కరెంట్ సమస్యలు పరిష్కరించి.. అందరికీ నాణ్యమైన విద్యుత్ అందజేశారని గుర్తుచేశారు. ప్రతి గ్రామంలో వైకుంఠ ధామాలు, పార్కులు కట్టుకున్నామని పేర్కొన్నారు. మన రాష్ట్రం, మన ప్రజల కోసం పనిచేశామనిచెప్పారు. కరోనా సమయంలో కూడా 40 లింక్ రోడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని కేసీఆర్ వినియోగించుకున్నారని అన్నారు. ప్రజలకు అలివికాని హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించారని అన్నారు.

కేసీఆర్ ప్రజలకు మంచి చేశారు కాబట్టే ఆయన్ను ప్రజలు మరిచిపోలేకపోతున్నారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ చేసిన అభివృద్ధితో భూముల ధరలు పెరిగాయని అన్నారు. అప్పట్లో రూ.5లక్షలు ఉన్న భూమి.. 30 నుంచి 50 లక్షలకు పెరిగిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ స్తంభించిందని పేర్కొన్నారు. రెండేళ్లలో రియల్ ఎస్టేట్‌ను తొక్కిపెట్టాడని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో భూముల రేట్లు తగ్గాయని అన్నారు. కళ్ల ముందటే ప్రజల ఆస్తి కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆస్తులు, బంగారం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రజలు మోసగాళ్లనే నమ్ముతారని రేవంత్ ఆరోజే చెప్పాడని అన్నారు.

### రేవంత్‌కు వచ్చింది బూతుల భాష ఒక్కటే

ప్రజలకు అలివికాని హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించారని అన్నారు. అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడని అన్నారు. దేవుళ్లు, సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఒట్టు వేసి ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పాడని తెలిపారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతులకు రూ.73 వేల కోట్లు రైతుబంధు ఇచ్చాడని తెలిపారు. కేసీఆర్ రైతుబంధుతో అగ్రవర్ణాలకు కూడా మేలు జరిగిందని అన్నారు. రైతు సంపద పెరిగితేనే అన్ని వర్గాలు ఆనందంగా ఉంటాయని తెలిపారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2000 చేశారని తెలిపారు. పెన్షన్ ఏమైందని అడిగితే రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి వచ్చింది ఒకటే భాష.. అది బూతుల భాష అని ఎద్దేవా చేశారు. లాగుల్లో తొండలు ఇడుస్తా.. పేగులు తీసి మెడలో వేసుకుంటానని అంటారని అన్నారు.

-- బీఆర్ఎస్ చేసిన అప్పు రూ.2.80 లక్షల కోట్లే

రాష్ట్రం అప్పుల పాలైందని రేవంత్ రెడ్డి పదే పదే అంటాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుపై ఒక్కోకాంగ్రెస్ నేత ఒక్కోలా మాట్లాడతారని అన్నారు. ఒకరు రూ.6లక్షల కోట్లు, మరొకరు 7 లక్షల కోట్లు.. ఇంకొకరు 8లక్షల కోట్లు అని చెప్పారని తెలిపారు. దీనిపై బీజేపీ ఎంపీ కేంద్రాన్ని అడిగితే.. కేసీఆర్ రూ.2లక్షల కోట్లు మాత్రమే అప్పు చేశారని చెప్పారని గుర్తుచేశారు. కాగ్ చెప్పిన లెక్కల ప్రకారం బీఆర్ఎస్ చేసిన అప్పు 2లక్షల 80 వేల కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. ఇక హైడ్రా పేరిట గరీబోళ్ల ఇళ్లు కూలగొడతారు కానీ.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఇళ్లు మాత్రం ఈ ప్రభుత్వానికి కనబడవని మండిపడ్డారు.

### రేవంత్‌కు తెల్వదు.. చెబితే వినడు

బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఏం సాధించారని కేటీఆర్ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వదని.. చెబితే వినడని ఎద్దేవా చేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని అన్నారు. ఇంకా మూడేళ్ల అధికారం ఉంది.. ఇప్పటికైనా మంచి పనులు చేయాలని హితవు పలికారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని సూచించారు. నిరుద్యోగులు రోడ్లపైకి వస్తున్నారని తెలిపారు. అశోక్ నగర్ వెళ్లడానికి కూడా సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నాడని అన్నారు. రేవంత్‌రెడ్డి 70వేల ఉద్యోగాలు కాదు.. 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి ఫోజులు కొడుతున్నాడని విమర్శించారు.

# ఎంఐఎం చీఫ్ గా మహిళను ఎంపిక చేస్తారా

## ఎన్నికల్లో ఎంత మంది
## మహిళలకు టికెట్లు ఇచ్చారు?
## ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం
## మహిళలకు బీజేపీ న్యాయం చేసింది
## ఒవైసీకి కేంద్ర హోంశాఖ సహాయ
## మంత్రి బండి సంజయ్ కౌంటర్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** భవిష్యత్తులో హిజాబ్ ధరించిన మహిళ భారత ప్రధాని అవుతారంటూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని కావడం గురించి కలలు కనే ముందు, బురఖా ధరించిన మహిళను మీ పార్టీకి అధ్యక్షురాలిగా నియమించే ధైర్యం చూపాలని ఆయన ఒవైసీకి సవాల్ విసిరారు. ఆదివారం 'ఎక్స్' వేదికగా బండి సంజయ్ ఈ మేరకు స్పందించారు. 'ఎంఐఎం పార్టీ ఇప్పటివరకు ఎంతమంది ముస్లిం మహిళలకు ఎమ్మెల్యే లేదా ఎంపీ టికెట్లు ఇచ్చింది? పార్టీలో కీలక నిర్ణయాలు తీసుకునే పదవుల్లో ఎంతమంది మహిళలు ఉన్నారు?' అని ఆయన ప్రశ్నించారు. కేవలం నినాదాలతో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించినట్టు కాదని విమర్శించారు. 2018 ఎన్నికల్లో పాతబస్తీలో అక్బరుద్దీన్ ఒవైసీపై బీజేపీ తరఫున షాజాదీ సయ్యద్‌ను నిలబెట్టామని, అప్పుడు ఆమెను బెదిరించి ఓడించారని ఆరోపించారు. ప్రస్తుతం ఆమె జాతీయ మైనారిటీ కమిషన్‌లో సేవలందిస్తున్నారని గుర్తుచేశారు. సాధికారత గురించి మాట్లాడే ఒవైసీ, పార్టీలోనూ, ఇంట్లోనూ మహిళలపై ఆంక్షలు విధిస్తారని సంజయ్ విమర్శించారు. ట్రిపుల్ తలాక్ రద్దు, మహిళల పేరిట సంక్షేమ పథకాలు, గ్యాస్ కనెక్షన్లు, గృహాలు వంటి సంస్కరణలతో ముస్లిం మహిళలకు నిజమైన సాధికారతను అందించింది బీజేపీ ప్రభుత్వమేనని బండి సంజయ్ పేర్కొన్నారు. చాలామంది ముస్లిం మహిళలు ప్రధాని మోదీని తమ సోదరుడిగా భావిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం అన్ని వర్గాల వారికి సమాన హోదా కల్పించిందని, అందుకే పాకిస్థాన్‌లా కాకుండా ఇక్కడ హిజాబ్ ధరించిన మహిళ కూడా ప్రధాని కాగలరని అసదుద్దీన్ ఒవైసీ ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.



# కొనసాగుతోన్న రహదారి రద్దీ

## జాతీయ రహదారులపై
## కొనసాగుతున్న సంక్రాంతి రద్దీ
## హైదరాబాద్-బెజవాడ
## హైవేలో వేలాది వాహనాలు

### శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం రాత్రి 10 గంటల లోపు పంతంగి టోల్‌ప్లాజా దాటిన వాహనాలు 60 వేలకు పైనే..!





**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి ఏపీలోని స్వగ్రామాలకు వెళుతున్న వారి ప్రయాణాలతో జాతీయ రహదారులపై వాహన రద్దీ కొనసాగుతోంది. శుక్రవారం రాత్రి నుంచి మొదలైన వాహన రద్దీ ఆదివారం కూడా కొనసాగింది. ముఖ్యంగా హైదరాబాద్-విజయవాడ హైవే ఇదేం ట్రాఫిక్‌రా బాబోయే అనుకునేంతలా వాహనాలతో కిటకిటలాడింది. శనివారంతో పోలిస్తే ఆదివారం ఉదయం కాస్త తగ్గినట్టు కనిపించిన వాహన రద్దీ సాయంత్రానికి భారీగా పెరిగిపోయింది. శనివారం అర్ధరాత్రి 12 గంటల నుంచి ఆదివారం రాత్రి 10 గంటల వరకు చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్‌గేటు మీదుగా 60వేలకు పైగా వాహనాలు వెళ్లినట్లు సమాచారం. టోల్‌ప్లాజాలోని 16 గేట్లల్లో 11 గేట్ల ద్వారా వాహనాలను విజయవాడ వైపు పంపించారు. అలాగే, ఇదే హైవేలో నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌ప్లాజా మీదుగా మీదుగా శనివారం 80 వేలకు పైగా వాహనాలు వెళ్లగా ఆదివారం 30 వేలకు పైగా వాహనాలు వెళ్లాయని అంచనా. ఈ టోల్‌ప్లాజాలోని 12 గేట్లలో 7 గేట్ల నుంచి వాహనాలను విజయవాడ వైపు పంపిస్తున్నారు. మరోపక్క, యాదాద్రి-భువనగిరి జిల్లా పరిధిలోని హైదరాబాద్-భూపాలపల్లి హైవేపై కూడా ఆదివారం రద్దీగా మారింది. యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి, భువనగిరిలోని స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దర్శనాలకు తరలివచ్చిన భక్తుల తిరుగుప్రయాణాలతో వాహన రద్దీ కనిపించింది. బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా వద్ద సుమారు అర కిలోమీటరు మేర వాహనాలు బారులు తీరాయి. వరంగల్ వైపు రోడ్డులోనూ సంక్రాంతి సందడి కనిపించింది.

# వలసవారసత్వంతో పాతుకపోవద్దు


## సోమనాథ్ ఓ విజయగాథ!

**ప్రపంచానికి భారత్ శక్తిని, స్ఫూర్తిని చాటుతుంది**
**సోమనాథ్ శౌర్యయాత్రలో ప్రధాని మోడీ ఉద్ఘాటన**
**వలస వారసత్వంలో పాతుకుపోవద్దని హితవు**
**ఈ వేడుక గతానికి, భవిష్యత్కు వారధిగా అభివర్ణన**
**బానిస మనస్తత్వంతో ప్రాముఖ్యతను విస్మరించారు**
**చరిత్రను చెరిపేసేందుకు కుట్రలు జరిగాయన మోడీ**
**వైభవంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్**



**ప్రజా దీవెన, అహ్మదాబాద్ :** స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణాన్ని వ్యతిరేకించిన శక్తులు ఇప్పటికీ సజీవంగానే ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆ శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాటిని ఐక్యంగా, బలంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గుజరాత్‌లో మూడ్రోజుల పర్యటనలో భాగంగా సోమనాథ్ ఆలయాన్ని ఆదివారం ఆయన సందర్శించి పూజలు చేశారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో పాల్గొన్నారు. సోమనాథ్ ఆలయంపై విదేశీ దురాక్రమణదారులు అనేకసార్లు దండయాత్రలు చేశారని, ఆలయ విధ్వంసానికి పాల్పడ్డారని, దోచుకున్నారనీ, అయినప్పటికీ ఈ ఆలయం ధైర్యం, త్యాగాలు, దృఢ సంకల్పానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. దురాక్రమణదారులు కేవలం చరిత్రలో పేజీలకే పరిమితమయ్యారని, సోమనాథ్ ఆలయం మాత్రం చెక్కుచెదరకుండా సమున్నతంగా నిలిచిందని కొనియాడారు. వెయ్యేల తర్వాత కూడా ఆలయంపై జెండా ఎగురుతూనే ఉందని చెప్పారు. భారతదేశ విశ్వాసానికి స్వాభిమాన్ పర్వ్ ప్రతిబింబమని, ఈ ఉత్సవాల్లో పాల్గొనడం తనకు ఒక గొప్ప జ్ఞాపకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణానికి వల్లభ్‌భాయ్ పటేల్ ప్రతినబూనారని, ఆయన చేసిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను కొందరు అడ్డుకున్నారని విమర్శించారు. సోమనాథ్ పుణ్యక్షేత్రాన్ని సందర్శించాలని భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అనుకున్నప్పుడు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేశారని చెప్పారు. బుజ్జగింపు విధానాలు అనుసరించి కొందరు సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ తీవ్రవాద ఆలోచనా విధానం ఉన్న వ్యక్తుల ముందు మోకరిల్లారని, ఇవే శక్తులు ఇప్పటికీ మన మధ్య ఉన్నాయని అన్నారు. ఆ శక్తులను ఓడించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండి ఐక్యమత్యంగా, బలంగా వారి ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు.

## మరో అన్వేషణకు కౌంట్ డౌన్



**ప్రజా దీవెన, శ్రీహరికోట :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సర్వం సిద్ధం చేసింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోట షార్ కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ–జ62 రాకెట్ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. పీఎస్ఎల్వీ--సీ62 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఆదివారం మధ్యాహ్నం 12:17 గంటలకు కౌంట్‌డౌన్ ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 22 గంటల పాటు కౌంట్‌డౌన్ కొనసాగనున్నది. ఈనెల 12 న సోమవారం శ్రీహరికోటలోని షార్ నుండి రాకెట్ ప్రయోగం ద్వారా ఈ శాటిలైట్‌ను నింగిలోకి పంపున్నారు.

### నింగిలోకి శాటిలైట్..

ఇస్రో శాస్త్రవేత్తలు పీఎస్ఎల్వి--సీ62 రాకెట్ ద్వారా ఈవోఎస్ఎన్1 శాటిలైట్‌ను అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ ప్రయోగం ద్వారా 8 విదేశీ, 7 స్వదేశీ ఉపగ్రహాలను ఒకేసారి కక్ష్యలోకి పంపనున్నారు. ఈ ప్రయోగం భారత అంతరిక్ష పరిశోధనలో మరో కీలక మైలురాయిగా నిలవనుంది. ఈవోఎస్ఎన్1 శాటిలైట్‌కు ఇస్రో శాస్త్రవేత్తలు 'అన్వేషణ్ణ అనే నామకరణం చేశారు. ఈ శాటిలైట్ భూపరిశీలనలో అత్యాధునిక సాంకేతికతతో పనిచేయనుంది.

### ఇస్రో మరో ప్రయోగం..

**పీఎస్ఎల్వీ- సీ62 లాంచ్‌కు కౌంట్‌డౌన్**
**నేటి ఉదయం 10.18 గం.లకు నింగిలోకి**
**రోదసీలోకి ఈఓఎస్-ఎన్ 1 ఉపగ్రహం**
**షార్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు**

### దేశ రక్షణ, విపత్తుల నిర్వహణే కీలకం..

ఈ ఉపగ్రహం ద్వారా భూపరిశీలన, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమాచారం, వాతావరణ మార్పుల అధ్యయనం, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలు అందించడంలో కీలక పాత్ర పోషించనున్నది. ముఖ్యంగా విపత్తుల సమయంలో సమాచారం వేగంగా అందించడం ద్వారా ప్రాణ నష్టాన్ని తగ్గించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

### జనవరి 12న రాకెట్ ప్రయోగం

ఇస్రో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, జనవరి 12 ఉదయం 10:17 గంటలకు పీఎస్ఎల్వీ--సీ62 రాకెట్ షార్‌లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలు వీక్షించనున్నారు.

### షార్‌లో కట్టుదిట్టమైన భద్రత..

రాకెట్ ప్రయోగం నేపథ్యంలో షార్ పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలు ప్రతి దశనూ జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. పీఎస్ఎల్వీ--సీ62 ద్వారా ఈవోఎస్ఎన్1 (అన్వేషన్) శాటిలైట్ ప్రయోగం భారత అంతరిక్ష రంగానికి మరో గర్వకారణంగా నిలవనున్నది. దేశ రక్షణ, వాతావరణ అధ్యయనం, విపత్తుల నిర్వహణలో ఈ శాటిలైట్ కీలక పాత్ర పోషించనుంది.

## కాశ్మీర్‌పై తగ్గేదే లేదు

**లష్కరే ఉగ్రవాది**
**సైఫుల్లా కసూరి ప్రగల్భాలు**
**కశ్మీర్ విషయంలో**
**వెనక్కి తగ్గేదే లేదని హెచ్చరిక**
**భారత్ మెరుపు దాడుల్లో ఉగ్రవాద**
**స్థావరాలు ధ్వంసమైనట్లు అంగీకారం**



**ప్రజా దీవెన, ఢిల్లీ :** తన ఉనికి చూసి భారతదేశం భయపడుతోందని లష్కరే తోయిబా టాప్ లీడర్, పహల్గామ్ ఉగ్రదాడి మాస్టర్‌మైండ్ సైఫుల్లా కసూరి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కశ్మీర్ మిషన్ నుంచి తాము ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ప్రగల్భాలు పలికాడు. అంతర్జాతీయ సమాజం ముందు ఉగ్రవాదంపై పోరాడుతున్నామని చెబుతున్న పాకిస్థాన్ ముసుగును కసూరి ఈ సందర్భంగా తొలిగించాడు. 'పాక్ ఆర్మీ నన్ను స్వయంగా ఆహ్వానిస్తుంది. యుద్ధంలో చనిపోయిన సైనికులకు అంత్యక్రియల ప్రార్థనలు నేనే నిర్వహిస్తాను' అని చెబుతూ పాక్ సైన్యం, ఉగ్రవాదులు ఎంతటి లోతైన సంబంధం కలిగి ఉన్నారో బయటపెట్టాడు. గతేడాది పహల్గామ్ దాడిలో 26 మంది అమాయక పౌరులను చంపిన ఘటనకు ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్ణను కసూరి ప్రస్తావించాడు. ఆ ఆపరేషన్‌లో పాక్ ఆక్రమిత కశ్మీర్, పాక్ భూభాగంలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయని అంగీకరించాడు. అయితే, కేవలం ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం భారత్ చేసిన పొరపాటని, తమ పోరాటం కొనసాగుతుందని వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. పహల్గామ్ దాడి తర్వాత తన పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగిపోతోందని కసూరి పేర్కొన్నాడు.



## వెనుజులాపై ట్రంప్ ఎమర్జెన్సీ

### నేషనల్ ఎమర్జెన్సీ విధింపు

**ప్రజా దీవెన, ఢిల్లీ :** అమెరికా ఖాతాల్లో ఉన్న వెనెజువెలా చమురు విక్రయాల ఆదాయంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం కీలక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఈ నిధులు ఎలాంటి న్యాయపరమైన జప్తులకు గురికాకుండా చూసేందుకు 'నేషనల్ ఎమర్జెన్సీ'ని ప్రకటించినట్లు వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. అమెరికా ట్రెజరీ ఖాతాల్లో ఉన్న వెనెజువెలా నిధులపై ఏ విధమైన అటాచ్‌మెంట్‌లు, కోర్టు తీర్పులు లేదా ఇతర జుడీషియల్ చర్యలు చెల్లుబాటు కాకుండా ఈ ఉత్తర్వులు అడ్డుకుంటాయి. వెనెజువెలా ముడి చమురు విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంపై అమెరికా తన పట్టును నిలుపుకోవడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశం. వెనెజువెలా రాజకీయ, ఆర్థిక స్థిరత్వం కోసం అమెరికా చేసే ప్రయత్నాలకు ఈ నిధులు కీలకం కానున్నాయి. అమెరికా దళాలు వెనెజువెలాలో మెరుపు దాడులు నిర్వహించి అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను బంధించిన వారం రోజులకే ఈ పరిణామం చోటుచేసుకుంది. వెనెజువెలా నుంచి అమెరికాలోకి జరుగుతున్న 'నార్కో టెర్రరిజం'ను అరికట్టేందుకే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు వాషింగ్టన్ పేర్కొంది. ఈ క్రమంలో వెనెజువెలా నిధులు ప్రత్యర్థుల చేతుల్లోకి వెళ్లకుండా ట్రంప్ ప్రభుత్వం ఈ భద్రతను కల్పించింది. చమురు విక్రయాల ద్వారా వచ్చే ఆదాయం తొలుత అమెరికా నియంత్రణలో ఉన్న అంతర్జాతీయ బ్యాంకుల్లో జమ అవుతుంది. 'అమెరికా ప్రభుత్వం విచక్షణ మేరకు ఈ నిధులను వెనెజువెలా, అమెరికా ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తాం' అని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ వెల్లడించారు. అక్రమ వలసలను అరికట్టడం, ప్రాణాంతక మాదకద్రవ్యాల రవాణాను నిలిపివేయడం వంటి 'అమెరికా ఫస్ట ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

## అత్యాచార ఆరోపణలు.. ఎమ్మెల్యే అరెస్ట్

**ప్రజా దీవెన, కేరళ :** అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న కేరళ ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కుటత్తిల్ ను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. పాలక్కాడ్‌లోని ఒక హోటల్ నుంచి కస్టడీలోకి తీసుకున్నారు. ఇటీవల ఓ యువతి అతడిపై అత్యాచార ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఈ అరెస్టు చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాహుల్ మామ్‌కుటత్తిల్ తమను లైంగికంగా వేధిస్తున్నట్లు గతంలో ఓ నటి, మరో యువతి అతడిపై ఫిర్యాదు చేశారు. దాంతో అత్యాచార కేసులు నమోదయ్యాయి. వాటిల్లో ముందస్తు బెయిల్ పొందారు. ఇటీవల మరో యువతి కూడా అతడిపై ఆరోపణలు చేసింది. రాహుల్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని.. అనంతరం గర్భాన్ని తొలగించుకోవాలని బెదిరించాడంటూ ఫిర్యాదు చేసింది. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేసినట్లు ఆరోపించింది. రాజకీయంగా అతడికి పలుకుబడి ఉండడంతో ఇన్ని రోజులు పోలీసులకు ఫిర్యాదు చేయలేకపోయానని.. అయితే ఎమ్మెల్యేపై రేప్ కేసులు నమోదుకావడంతో తాను కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఇక అప్పటి నుంచి పరారీలో ఉన్న అతడిని పాలక్కాడ్‌లో తాజాగా అరెస్టు చేశారు. వరుస లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అతడిని బహిష్కరించింది.

## కేంద్రం ఆదేశం ఎక్స్ ఆచరణ

**3500 పోస్టుల బ్లాక్.. 600 ఖాతాలు డిలీట్**
**కేంద్రం ఆదేశాలకు 'ఎక్స్' చర్యలు**



**ప్రజా దీవెన, ఢిల్లీ, :** 'ఎక్స్'లోని ఏఐ ప్లాట్‌ఫామ్ గ్రోక్‌ను వాడి కొందరు అసభ్య, అశ్లీల, చట్టవిరుద్ధ కంటెంట్‌ను సృష్టిస్తున్నారంటూ తీవ్ర ఆందోళన వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఆ కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఎక్స్ చర్యలు చేపట్టింది. 3500 పోస్టులను బ్లాక్ చేయడంతోపాటు 600 ఖాతాలను డిలీట్ చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అలాగే తమ వేదికపై అసభ్యతకు తావివ్వబోమని, ప్రభుత్వ నిబంధనలను పాటిస్తామని హామీ ఇచ్చిందని పేర్కొన్నాయి. మస్క్ కు చెందిన సామాజిక మాధ్యమం ఎక్స్ అనుసంధానంగా ఉన్న గ్రోక్ సాయంతో ఇటీవల కొందరు అసభ్యకర చిత్రాలు సృష్టించారు. మహిళల ఫొటోలను ఇబ్బందికరంగా మార్ఫింగ్ చేసి పోస్ట్ చేయడం వివాదాస్పదమైంది. దీనిపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. అలాంటి పోస్టులను తొలగించాలని భారత ప్రభుత్వం ఆదేశించింది. అలాగే అసభ్యకర కంటెంట్‌కు సంబంధించి ఫిర్యాదుల విషయంలో ఆయా సామాజిక మాధ్యమ వేదికలదే బాధ్యత అని స్పష్టం చేసింది. దాంతో గ్రోక్‌లో ఇమేజ్ జనరేషన్ ఫీచర్‌పై ఇప్పటికే 'ఎక్స్' పరిమితులు విధించింది. ఆ ఫీచర్‌ను ప్రీమియం సబ్‌స్క్రైబర్లకు మాత్రమే పరిమితం చేసింది. అంటే డబ్బులు చెల్లించేవారు మాత్రమే ఈ ఫీచర్‌ను ఉపయోగించేలా నిర్ణయం తీసుకుంది. అలాగే తమ వేదికపై పోస్టు చేసిన చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను పూర్తిగా తొలగించడంతోపాటు.. వాటిని అప్‌లోడ్ చేసిన ఖాతాలను డిలీట్ చేస్తామని చెప్పింది. దానిలో భాగంగా తాజా చర్యలు చేపట్టింది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# క్రీడలు స్నేహ భావాన్ని శారీరక దారుఢ్యాన్ని మానసిక వికాసాన్ని పెంచుతాయి

**విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి**

**ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**



**ప్రజా దీవెన ...తుంగతుర్తి :** క్రీడలు మానసిక ఉల్లాసానికి స్నేహ భావాన్ని పెంపొందించడానికి దేహదారుఢ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగపడతాయని ఏఐసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రామన్నగూడెం తండాలో గుగులోతు రాజశేఖర్, దీప్లా నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని విద్యతోపాటు క్రీడల్లో సైతం రాణించాలని అన్నారు క్రీడా సామర్థ్యం పెంపొందించుకుంటే శరీర ఆరోగ్యంతో పాటు ఇతర ప్రాంతాల యువకులతో స్నేహభావం పెంపొందుతుందని విజ్ఞానం పెరుగుతుందని సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో సైతం క్రీడలకు ప్రాధాన్యతనిస్తున్నారని ప్రభుత్వం క్రీడల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. క్రీడల్లో మంచి నైపుణ్యం చూపించిన విద్యార్థిని విద్యార్థులకు యువకులకు మండల జిల్లా రాష్ట్రస్థాయిలో అవకాశాలు వస్తాయని అన్నారు. తాము గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నామని నిరాశ చెందవద్దని ప్రతిభ అనేది ఎక్కడున్నా వెలుగులోకి వస్తుందని అది విద్యలోనైనా కావచ్చు క్రీడలైన కావచ్చు ప్రతిభను ఎవరు దాచలేరని అందువల్ల యువతీ యువకులు కచ్చితంగా విద్యతోపాటు తమకు నచ్చిన క్రీడలను ఆడాలని అన్నారు. పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు ఏ క్రీడల్లో ఆసక్తి చూపుతున్న విద్యార్థులను గుర్తించి వారికి ఆయా క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని సూచించారు. మారుమూల ప్రాంతమైన రామన్నగూడెం తండాలో క్రికెట్ క్రీడ నిర్వహించడం హర్షదాయకమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించి క్రీడలను ఆస్వాదించాలని అన్నారు. గెలుపోటములు సహజమని క్రీడా స్ఫూర్తితో యువకులు మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోరిగొప్పుల నరేష్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి ,తో పాటు పలువురు క్రీడాకారులు ,రామన్నగూడెం తండావాసులు పాల్గొన్నారు

## టోర్నమెంట్‌లో బొల్లారం క్రీడాకారుల విజయం ...



**ప్రజా దీవెన దేవరకొండ :** చందంపేట మండలంలోని ఉమ్మడి తేల్దేవరపల్లి గ్రామపంచాయతీ జిపి లో పోటీ పడుతున్న వంటి టోర్నమెంట్ గ్రామీణ యువత క్రీడా స్ఫూర్తిని ఆదివారం వివిధ గ్రామాల క్రీడాకారులు పోటీ పడగా టోర్నమెంట్లో సంబంధించిన గ్రామాలు పోటీపడుతున్నటువంటి గ్రామీణ యువత లో యువత క్రీడాల ద్వారా శారీరకంగా మానసికంగా బలపడితేనే సమాజాన్ని మంచి నాయకత్వం తయారవుతుందని తెలిపారు గ్రామీణ క్రీడలకు ప్రోత్సహిస్తూ వారి ప్రతిభాలను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీల్లో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు .. చందంపేట మండలం సంబంధించిన పాత తేల్ దేవరపల్లి సంబంధించిన క్రీడాకారులు బొల్లారం గ్రామపంచాయతీ క్రీడాకారుల మధ్య జరిగిన టోర్నమెంట్లో బొల్లారం గ్రామపంచాయతీ సంబంధించిన గెలపొందారు గ్రామ సర్పంచ్ నేనావత్ హనుమా మాజీ సర్పంచ్ నేనావత్ పార్వతీ మకట్లాల్ నాయక్ ..క్రీడాల ద్వారా ఐక్యత క్రమశిక్షణ నాయకత్వం లక్షణాలు సాధనంగా ఉపయోగిస్తారు చేసినప్పుడు మార్గంలో ప్రయాణం కోసం మీ ముందుకు వస్తున్న క్రీడాకారులుగా గుర్తింపు పొందుతారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేను ఒక రేణుక మాతృనాయక్ నేనావత్ పంతు లాల్ నాయక్. చంద్రబాబు నాయక్ క్యాప్టెన్ రాజేందర్ నాయక్ .పాండు నాయక్. సరియా..హనుమ. నందు నాయక్ జంధర్ .రమేష్. శ్రీను. కృష్ణ. రాజు.మహేష్.బాబు . దీప్లా.శంకర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## సుంకిశాలలో ఉచిత వైద్య రక్తదాన శిబిరం



**ప్రజా దీవెన నాంపల్లి :** మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో స్థానిక మాజీ సర్పంచ్ బాషిపాక రాములు రెమిడి రూమ్ ఫౌండేషన్ డాక్టర్ రియా రావు సహకారంతో ఉమ్మడి గ్రామపంచాయతీ తిమ్మాపురం, పగిడిపల్లి, గ్రామాల ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. గ్రామస్తులు పాల్గొని 40 మంది రక్తదానం చేశారు భాషిపాక రాములు మాట్లాడుతూ గ్రామంలోని యువకులు స్వచ్ఛందంగా ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని ఇవ్వడం అభినందించదగ్గ విషయమని అన్నారు. న మారుమూల ప్రాంతమైన మా గ్రామంలోని గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఇవ్వడం మా గ్రామస్తులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ స్వచ్ఛంద సంస్థ వారు అనేక గ్రామాలు ఉచిత వైద్య సేవలు నిర్వహిస్తు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యులు రియా రావు, సైకాలజిస్ట్ డాక్టర్ గీత, అభిరామ్ మనీషా జయ శ్రీ, గ్రామస్తులు మాద లచ్చయ్య, అందుగుల వెంకటయ్య, కలకొండ లక్ష్మయ్య, బుడియపాక ధనమ్మ వాడపల్లి లావణ్య ,మద్ది నాగేష్ ,ఎడమ యాదయ్య మల్లేష్, శోభన్ బాబు , బుడియపాక గోవర్ధన్, కొత్తగొల్ల కొండల్,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మల్లయ్య ఆశయసాధన కోసం కృషి చేయాలి

**ఎంపీ చామల , ఎమ్మెల్యే సామెల్..**



**ప్రజా దీవెన, శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం ఉప్పలంచ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండారు మల్లయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని,అయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. ఆదివారం శాలిగౌరారం మండలంలోని ఉప్పలంచ మాజీ సర్పంచ్ దివంగిత బండారు మల్లయ్య విగ్రహం ను ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సామేల్ లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన బండారు మల్లయ్య సేవలు మరువలేమని కొనియాడారు. వీరి కుటుంబానికి అన్ని వేళల్లో ఆదుకుంటామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమ కోసం కృషి చేస్తుందన్నారు. అనంతరం మండల కేంద్రంలో 10 గ్రామాల క్రీడాకారులకు క్రికెట్ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి ఉపాధ్యక్షుడు అన్నేబోయిన సుధాకర్,నూక కిరణ్ కుమార్,దండ అశోక్ రెడ్డి, చింత ధనంజయ,చామల జైపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి,చాడ సురేష్ రెడ్డి, సర్పంచులు పోగుల మనీషా -రాంబాబు గుజలాల్ శేఖర్ బాబు, కట్టగూరి సురేందర్ రెడ్డి,నరిగె యాదయ్య, తోటకూరి పరుశరాములు, సంకటి లింగయ్య,మాజీ ఎంపిటిసి నోముల జనార్ధన్,మల్లేష్, వడ్లకొండ పరమేష్,మందుల సైదులు,వేముల గోపి బొల్లికొండ గణేష్, వంగూరి వెంకన్న, శీలం శంకర్,పలు గ్రామాల సర్పంచులు మాజీ ఎంపిటిసిలు గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిద్దె తోటల సాగుతో సంపూర్ణ ఆరోగ్యం : కే శ్రీనివాస్



**ప్రజా దీవెన, కోదాడ:** మిద్దె తోటల సాగుతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఖమ్మం కు చెందిన మిద్దె తోటల సాగు నిపుణుడు కే. శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలో డాక్టర్ సుమతి కి చెందిన ప్రకృతి పెరటి తోటలో కోదాడ, ఖమ్మం సీ టీ జీ గ్రూపు ఆధ్వర్యంలో మిద్దె సాగుదారుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఇంటిపై కూరగాయలు సాగు చేసుకోవాలన్నారు. రోజు రోజుకూ కూరగాయల సాగులో రాసాయణాల వినియోగంతో ప్రాణాంతక రోగాలు సోకుతున్నాయాన్నారు. మిద్దె తోటల సాగుతో కూరగాయల ఖర్చు ఉండదన్నారు.మిద్దె తోటల సాగులో సహజ సిద్ద మెలకువలు వివరించారు. అనంతరం నడిగూడెం కు చెందిన ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త కిసాన్ సేవారత్న మొలుగూరి గోపయ్య మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సుమతి, రోజా, కరుణ, రమ, మంజుల, పద్మ, కరుణాకర్, కోదాడ, ఖమ్మం సీ టీ జీ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## మహమ్మద్ రఫీ ఆశయాలను సాధించాలి



**ప్రజా దీవెన, కోదాడ:** గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఆశయాలను సాధించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు ఆదివారం మహమ్మద్ రఫీ రెండో వర్ధంతి సందర్భంగా గుడిబండ సెంటర్లో రఫీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ మహమ్మద్ రఫీ గుడిబండ గ్రామములో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని ఆయన మరణం పార్టీకి తీరని లోటుని తెలిపారు మహమ్మద్ రఫీ ఆశయాలను నేటి యువత సాధించిన నాడే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళులు అని తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమాటి నాగిరెడ్డి ఓరిగంటి శ్రీనివాస్ రెడ్డి , పులి వెంకటేశ్వర్లు కురుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి , పులి శ్రీను, మట్ట కృష్ణారెడ్డి ఇర్ల నర్సంహారెడ్డి, వాచిపల్లి వెంకటేశ్వర్ రెడ్డి మహమ్మద్ బహదిన్ , మహమ్మద్ హసన్ అలీ కుక్కలకు నాగరాజు, షేక్ ఖాజా మేస్త్రి, పోయిలపొంగు బిక్షం, బెజవాడ నర్సిరెడ్డి, సిద్దు, సలీం, మునగ పరిష, సోమపంగు ప్రసాదు, పులి తిరుపయ్య, తదితరులు పాల్గొన్నారు

## 19న నల్లగొండ బహిరంగ సభను జయప్రదం చేయండి.



**ప్రజా దీవెన నాంపల్లి :** లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ,ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తూ, విద్యుత్ సవరణ చట్టం పేరుతో రైతులను ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం పై సమరశీల ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం, రైతాంగం సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య,సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున నాంపల్లి సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జీపు జాతాను మండల కేంద్రంలో ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం, రైతాంగం వ్యవసాయ కార్మికులు ఐక్యంగా జనవరి నెల మొత్తం పెద్ద ప్రచార క్యాంపెయిన్ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలను సమీకరించి సమరశీల ఉద్యమాలు చేస్తామని అన్నారు. మోడీ విధానాలు మార్చుకోకపోతే ప్రజల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని విబిజి రామ్ జీ గా మార్చి పేదల పొట్ట కొట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ సవరణ చట్టం 2025 ప్రకారం భవిష్యత్తులో విద్యుత్ రంగం ప్రైవేటుపరమై సబ్సిడీలు పోతాయని ప్రజలపై రైతులపై మరింత భారం పెరగనుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. ఈ విధానాలపై కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త ప్రచార క్యాంపెయిన్ జయప్రదం చేయాలని కోరారు.గ్రామస్థాయి వరకు ప్రచార జాతలు జనవరి 19న భారీ సభతో ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య,, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పిల్లి మోహన్, ప్రధాన కార్యదర్శి వట్టికోటి వెంకటయ్య , కోరి లలిత గాదపాక మరియమ్మ, ఈరమ్మ, పార్వతమ్మ,, యాదయ్య శ్రీకాంత్ అబ్బరెల్లి జిమ్కిలాల్ గురుమూర్తి,లింగస్వామి రాములమ్మ,,సులోచన,తదితరులు పాల్గొన్నారు.

# రెండు రాష్ట్రాలకు వారధిగా పెరిక భవన్ నిర్మాణం చేయాలి

**రాష్ట్రంలో పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటుకు నా వంతు కృషి చేశాను:ముత్తినేని వీరయ్య**



**ప్రజా దీవెన, కోదాడ:** మెరిక సంఘం పెద్దలు జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున సహకారంతో పెరిక భవన నిర్మాణం రెండు రాష్ట్రాలకు వారధిగా జాతీయ రహదారి 65 పై ఉండబోతుందని పెరికకుల ముద్దుబిడ్డ, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఆదివారం రాత్రి కోదాడ పెరిక హాస్టల్ భవనంలో ఏర్పాటుచేసిన సూర్యాపేట జిల్లా కుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడిగా సముద్రాల రాంబాబును ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. తాను సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూ పార్టీ అధినాయకులతో మాట్లాడి మన కులానికి కార్పొరేషన్ ఇస్తామని మేనిఫెస్టోలో చేర్చిన తర్వాతనే తాను ప్రచారానికి వెళ్లినట్లు తెలిపారు. అధికారం చేపట్టిన తర్వాత తమ కులానికి అనుకున్న ప్రకారం పెరిక కార్పొరేషన్ ఇవ్వాలని కోరగా కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. ఈ జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శిష్యుడనని చెప్పేందుకు తాను గర్వపడతానని అన్నారు. హైదరాబాదులో ఖైరతాబాద్లో ఉన్న భవనం కట్టిన వారి కాళ్లు కడగాలని గాంధీభవన్ కు వెలుతుంటే ప్రతి ఒక్కరికి ఆ భవనం మన ఆత్మ గౌరవాన్ని చాటుతుందన్నారు. మనము పార్టీలకు పుట్టలేదు కానీ కులానికి అయితే పుట్టామని జిల్లా పెద్దలు జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున ఆశీర్వాదాలు మనకుంటే అన్ని సవ్యంగా జరుగుతాయని కోదాడ పెరిక హాస్టల్ కు దీటుగా భవన నిర్మాణం జరగాలన్నారు. జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ లతో తనకు సన్నిహిత్యం ఉందని వారి సహకారంతో కులాభివృద్ధికి పాటుపడతానన్నారు. సూర్యాపేట జిల్లా సంఘం ఎన్నికల కమిటీ 12 మంది సభ్యులు సూర్యాపేట నియోజకవర్గనికి అధ్యక్ష పదవి ఇవ్వాలని నిర్ణయించారని సూర్యాపేట నియోజకవర్గం పెద్దలు జుట్టుకొండ సత్యనారాయణ, అంజరేకుల నాగార్జునలు, పట్టణ కమిటీ అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని సమాలోచనలు చేశారన్నారు. ఈ కమిటీ రాష్ట్ర స్థాయి సంఘానికి అనుకూలంగా పనిచేస్తుందని మనం బేషా జాలకు పోకుండా ఐక్యంగా ఉండి భవన నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా పెరిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నార

**సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షులుగా సముద్రాల రాంబాబు**

గౌరవ అధ్యక్షులుగా వనపర్తి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ప్రతిపాక జనార్దన్, యూత్ కమిటీ అధ్యక్షులుగా బుడిగం కిరణ్ కుమార్ లను నియమించినట్లు తెలిపారు. అలాగే సూర్యాపేట పెరిక భవన్ నిర్మాణ కమిటీ గౌరవ సలహాదారులుగా ముత్తినేని వీరయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున, దొంగరి వెంకటేశ్వర్లు, సుంకరి అజయ్ కుమార్, రామినేని శ్రీనివాసులను నియమించారు. వీరంతా ఇతర కమిటీలను ఏర్పాటు చేసుకొని పెరిక భవన నిర్మాణానికి పాటుపడాల్సిందిగా కోరారు.

# పవన్ కల్యాణ్..టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్

## పవన్ కళ్యాణ్‌కు అరు దైన అంతర్జాతీయ గౌరవం,జపనీస్ కత్తియుద్ధ కళ కెన్‌జుట్సులో స్థానం

**ప్రజా దీవెన, హైదరాబాద్:** తెలుగు సినిమా రంగంలో అగ్రహీరోల్లో ప్ర త్యేక స్థానం సుస్థిరపరుచుకున్న నటుడు, జనసేన అధ్యక్షుడు రాజ కీయ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాచీ న జపనీస్ కత్తి యుద్ధ కళ అయిన 'కెన్‌జుట్సు'లో అధికారికంగా చేర డం ద్వారా అరుదైన అంతర్జాతీయ గుర్తింపు సాధించారు.ఇది మా ర్షల్ ఆర్ట్స్‌లో ఆయన మూడు దశా బ్దా లకు పైగా సాగిన ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొం టున్నారు. పవన్ కళ్యాణ్‌కు మార్షల్ ఆర్ట్స్‌తో అనుబంధం సినిమా రంగంలోకి లే దా ప్రజా జీవితంలోకి ప్రవేశించడా నికి చాలా కాలం ముందే ప్రారంభ మైంది. చెన్నైలో తన ప్రారంభ సం వత్సరాల్లో ఆయన కరాటే తో పా టు దాని సంబంధిత విద్యలలో కఠి నమైన శిక్షణ పొందారు, ఇది ఒక బ లమైన సాంకేతిక పునాదిని నిర్మిం చిందని చెప్పవచ్చు. ఆ తర్వాత ఇ ది జపనీస్ సమురాయ్ సంప్రదా యాలపై లోతైన అధ్యయనంగా వి స్తరించడం గమనార్హం. ఆయన అన్వేషణ కేవలం శారీరక అభ్యాసానికే పరిమితం కాకపోగా నిరంతర పరిశోధన బూడో యొక్క తాత్విక పునాదులకు కట్టుబడి ఉం డటాన్ని కూడా కలిగి ఉ ంది.మార్షల్ ఆర్ట్స్‌పై ఆయనకున్న అభిరుచి తెర పైనా ప్రతిబింబించింది. 'అక్కడ అ మ్మాయి ఇక్కడ అబ్బాయి', 'తమ్ము డు', 'ఖుషి', 'అన్నవరం' మరియు 'ఓజీ' వంటి చిత్రాలు ప్రామాణిక పో రాట పద్ధతులను ప్రదర్శించి, సాంప్ర దాయ మార్షల్ విద్యలను విస్తృత ప్రేక్షకులకు పరిచయం చేయడంలో సహాయపడడం ఇందుకు నిదర్శ నంగా నిలిచింది. ఈ క్రమంలో ఆయన అంకిత భా వానికి గుర్తింపుగా, సాంప్రదాయ జ పనీస్ మార్షల్ ఆర్ట్స్‌కు చెందిన ప్ర ముఖ పాలక సంస్థలలో ఒకటైన సో గో బూడో కన్రి కై ద్వారా పవన్ క ళ్యాణ్‌కు ప్రతిష్టాత్మకమైన 'ఫిఫ్త్ డా న్ (5వ డాన్)' పురస్కారం లభిం చింది. జపాన్ వెలుపల 'సోకే మురమత్సు సెన్సేయ్ వంశ పా రం పర్యంలో చారిత్రాత్మక 'టకేడా షింగె న్ క్లాన్'లో చేరిన 'మొదటి తెలుగు వ్యక్తి'గా కూడా ఆయన నిలిచారు. ఈ గౌరవం జపనీయేతర అభ్యాస కులకు చాలా అరుదుగా లభిస్తుం ది. ఆయన ప్రశంసలకు అదనంగా, గో ల్డెన్ డ్రాగన్స్ సంస్థ ఆయనకు 'మా ర్షల్ ఆర్ట్స్ టైగర్' అనే బిరుదుతో సత్కరించింది.పవన్ కళ్యాణ్, భా రతదేశంలో జపనీస్ మార్షల్ ఆర్ట్స్ లో ప్రముఖ వ్యక్తి అయిన ప్రఖ్యాత బూడో నిపుణుడు 'హాన్షి ప్రొఫెసర్ డాక్టర్



సిద్ధిక్ మహమూది' వద్ద ఉ న్నత శిక్షణ పొందారు. ఆయన మా ర్గదర్శకత్వంలో, సాంకేతిక నైపు ణ్యం మరియు తాత్విక లోతు రెం డింటిపై బలమైన దృష్టి సారించి కెం డోలో ప్రావీణ్యం సంపాదించారు. కెన్‌జుట్సులో ఈ చేరికతో, పవన్ కళ్యాణ్ శాస్త్రీయ జపనీస్ మార్షల్ ఆర్ట్స్‌లో ప్రపంచ గుర్తింపు పొందిన కొద్దిమంది భారతీయుల సమూ హంలో చేరారు, ఇది సినిమా, ప్రజా జీవితం మరియు క్రమశిక్షణతో కూ డిన మార్షల్ అభ్యాసం అనే మూ డు రంగాల కూడలిలో ఆయన ప్ర త్యేక స్థానాన్ని మరింత బలపరు స్తుందని పరిశీలకులు భావిస్తున్నా రు.

# గ్రామాల్లో బిజెపి పార్టీ బలోపేతం కోసం చేయాలి

**రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు..**



**శాలిగౌరారం:** గ్రామాల్లో బి జె పి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు కోరారు.బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్, శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన జమ్ము రమేష్, మండల నాయకులు అయితగోని గణేష్ హైదరాబాద్ రామచంద్రరావు ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. రానున్న ఎన్నికల్లో బి జె పి పార్టీ అధిక స్థానాలు గెలిపిశీచేందుకు గ్రామాల్లో పార్టీ మరింతగా పటిష్ట పర్చాలని కోరారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ నెంబర్లకు ఘనంగా సన్మానశీ. నాంపల్లి ప్రజా దీవెన నాంపల్లి మండలం మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల లో గెలుపొందిన పసునూరు సర్పంచ్ కాశిమల్ల గోవర్ధన్, చిట్టెంపహాడ్ సర్పంచ్ కోరె దేవేంద్ర సైదులు, నేరెళ్లపల్లి ఉప సర్పంచ్ దాసరి వెంకన్న, టీ పి గౌరారం ఉప సర్పంచ్ బేగరి గిరి, వార్డు మెంబర్లు కాశిమల్ల జంగయ్య, కోరే శేఖర్, నీరుడు నరసమ్మ రాములు, కోరే ప్రేమలీల, సత్యనారాయణ, ఏకుల సిరియాల వెంకట్ రాములు, కామల్ల బాబురావు, కామల్ల శారద మహేష్, బేగు వెంకటయ్య, అంబిక, నాగటి ముత్యాలు, ఎడ్ల సంధ్య రవిందర్, సల్వది సైదులు, నాగటి ప్రభాకర్ లకు ఘనంగా పూలదండలతో సన్మానించారు. గెలుపొందిన గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహి ంచు పరిసల దీవెనలు పొందాలని సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు వృద్ధులు ఆశీర్వదించారు అలాగే మాల మహానాడు సంఘానికి సహకారం అందించాలని కోరారు కార్యక్రమానికి మండల మాల మహానాడు గౌరవ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కోరే యాదయ్య, మాల మహానాడు మండల అధ్యక్షులు గొల్ల బోయిన వెంకటయ్య, ఉప అధ్యక్షులు సల్వాది దేవయ్య, అమరవీరుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం, సీనియర్ న్యాయవాదులు కోరే శ్రీనివాస్, కోరే కిషన్, మాల మహానాడు నాయకులు కోరే అశోక్, కోరే యాదగిరి, మహేష్, చెన్న కేశవులు, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు గిరి స్వామి, నాయకులు పెరుమల్ల ముత్యాలు, మారయ్య, శ్రీ రాములు, మేకల యాదయ్య తదితర మాల మహానాడు ముఖ్య నాయకులు మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై సిపిఐ నూరేళ్ల ప్రస్థానం

## ఈ నెల 18న ఖమ్మంకు లక్ష లా దిగా తరలిరండి

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధ నుంజయ నాయుడు

**ప్రజా దీవెన, నేరేడుచర్ల:** భారత గ డ్డపై సిపిఐ కి వందేళ్లు పూర్తి చే సు కున్న సందర్భంగా జనవరి 18 న ఖమ్మంలో జరిగే చారిత్రక బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరావాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపు నిచ్చారు. ఆదివారం నాడు ఆయన నేరేడుచర్లలో వివిధ మండలాల సి పిఐ కార్యదర్శులు జిల్లాస్థాయి ప్ర జాసంఘాల బాధ్యుల తో కలసి మాట్లాడుతూ ఎక్కడ సమస్య ఉం టే అక్కడికి సిపిఐ పార్టీ వెళ్లి ఆ స మస్య పరిష్కారం అయ్యేంతవరకు కలబడి, నిలబడి పోరాటం చేస్తుం దని ఆ పోరాట చరిత్ర పునాది గానే గత వందేళ్లు గా అధికారంలోకి రాక పోయినా దేశంలోని అన్ని రాష్ట్రా ల్లో విస్తరించి ఉన్న ఏకైక వామపక్ష పార్టీ సిపిఐ అని, కార్మిక కర్షక వి ద్యార్థి యువజన రైతు మహిళ ప్ర జా సంఘాలను నిర్మించి వారి హ క్కులకై నినదించి రాజీలేని పోరా టాలు కొనసాగించి ఈ శతాబ్దంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యా గాలు ఎంతోమంది అమరవీరుల రక్తతర్పణంతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సిపిఐ పార్టీ శతవార్షికోత్సవాల ముగిం పు కు ప్రపంచంలోని 40 దేశాల్లోని ప్రతి నిధులు హాజరవుతున్నారని దే. శ వ్యాప్తంగా లక్షలాది మంది కార్యక ర్తలు ఈ బహిరంగ సభకు తరలివ స్తున్నారని అందువల్ల ఉమ్మడి నల్ల గొండ జిల్లా నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చే యాలని ఇంటికో మనిషి వీధికో బం డి బయటకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పాలకవీడు మండల సిపిఐ కార్య దర్శి ముల్ల జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, ఏఐటీయూసీ నాయకులు ముత్యాల భాస్కర్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, పాల్గొన్నారు.





# పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆత్మీయ పలకరింపులు



ప్రజా దీవెన నల్లగొండ టౌన్: నల్లగొండకు చెందిన గీతా విజ్ఞాన ఉన్నత పాఠశాల 1989 90 పూర్వ విద్యార్థుల సమ్మేళనం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. 35 సంవత్సరాల తర్వాత కలసిన నాటి విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనాటి గుర్తులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వినోలియా, దీపిక, రాధిక, పద్మారాణి, సురేఖ దీపిక, నీత,, గీత, వింధ్య, నవీన,వివి నారాయణ, భరత్, వినయ్, నరసింహారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బజరంగ్ ప్రసాద్, మల్లికార్జున్, రాజు, సైదులు, సురేష్, వంశీకృష్ణ పాల్గొన్నారు

# ఇల్లు కాలిపోయిన వారికి ఆర్థిక సహాయం



**ప్రజా దీవెన దేవరకొండ :** చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీ పురం వెంకటరమణ వెంకటేశ్వర్లు గార్లు గత కొన్ని సంవత్సరాలుగా హైదారాబాద్ లోని బి.ఎన్.రెడ్డి నగర్ ప్రాంతంలో కూలీ పనులు చేసుకుంటూ పూరి గుడిసెలో నివాసముంటున్నారు నిన్న రాత్రి షాట్ సర్కిట్ వల్ల గుడిసె కాలిపోయిన విషయం తెలుసుకొని నేడు వారిని కలిసి తక్షణ సహాయంగా 10,000రూ,, (పదివేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించి అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చిన మన ప్రియతమ నాయకులు జాలే. నరసింహారెడ్డి. పీసీసీ సభ్యులు. పిఎసిఎస్. చైర్మన్ అనంతరం పురం వెంకటరమణ వెంకటేశ్వర్లు గార్లు మాట్లాడుతూ.. పుట్టెడు దుఃఖంలో ఉన్న మాకు సహాయం అందించడమే గాక అన్ని విధాలుగా ఆదుకుంటానని మాట ఇచ్చిన నరసింహారెడ్డి గారికి రుణపడి ఉంటామని అని అన్నారు.

# 26 ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శాలిగౌరారం:** నల్లగొండ జిల్లా శాలిగౌరారం లోని విజ్ఞాన జ్యోతి హైస్కూల్ లో 26 ఏళ్ల కిందట ఒకటి నుంచి పదవ తరగతి చదివిన 1999-2000 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం సీ ఎం ఆర్ గార్డెన్ లో ఘనంగా జరుపుకున్నారు.వివిధ హెూదాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు చాలా ఏళ్ల తరువాత కలుసుకోవడం తో వారి ఆనందానికి అవధులు లేవు.చిన్న నాటి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని తమ అనుభూతులను పంచుకున్నారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి కరస్పాండ్ హెచ్ యం బుడిగె శ్రీనివాసులు, ఉ పాధ్యాయులు కొయ్యడ శివశంకర్, పడాల అంతయ్య, కొడవటికంటి సుబ్రమణ్యశర్మ,మారోజు వెంకటాచారి, బొక్కు వెంకటరెడ్డి, పులిజాల శ్రీనివాసరావు, ఖాజా మొహినుద్దీన్ లను శాలువాలతో మెమోశీటోల తో ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలను తీసుకున్నారు.ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు బండారు సతీష్,ఒర్సు వెంకటేష్, బండారు విజయకుమార్, జమ్ము నగేష్, కంది వీరసోములు,సులుగూరి వెంకన్న, గుజిలాల్ దేవేందర్,మద్ది సతీష్ రెడ్డి, అక్కినేపల్లి కిషోర్,గుత్తా రవీందర్ రెడ్డి,సుమన్,వంగూరి కవిత, మిర్యాల రేవతి, సామ సునిత, శిరీషా తదితరులు పాల్గొన్నారు.

# టోర్నమెంట్‌లో బండ కింది తండ క్రీడాకారులకు బహుమతి అందజేత

**మాజీ సర్పంచ్ పార్వతి మకట్లాల్ నాయక్**



**ప్రజా దీవెన దేవరకొండ :** చందంపేట మండలంలోని ఉమ్మడి తేల్దేవరపల్లి గ్రామపంచాయతీ జిపి లో నిర్వహిస్తున్న టోర్లమెంటులోపోటీ పడుతున్న వంటి టోర్నమెంట్ గ్రామీణ యువత క్రీడా స్ఫూర్తిని ఆదివారం వివిధ గ్రామాల నుండి క్రీడాకారులు పోటీ పడగా టోర్నమెంట్లో సంబంధించిన గ్రామీణ యువత లో యువత క్రీడాల ద్వారా శారీరకంగా మానసికంగా బలపడితేనే సమాజాన్ని మంచి నాయకత్వం తయారవుతుందని తెలిపారు గ్రామీణ క్రీడలకు ప్రోత్సహిస్తూ వారి ప్రతిభాలను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీల్లో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు .. చందంపేట మండలం సంబంధించిన పాత తేల్ దేవరపల్లి సంబంధించిన క్రీడాకారులు బొల్లారం గ్రామపంచాయతీ బండ కింది తండ క్రీడాకారుల మధ్య జరిగిన టోర్నమెంట్లో బొల్లారం గ్రామపంచాయతీ బండ కింది తండ క్రీడాకారులకు సంబంధించిన గెలపొందారు . క్రీడాకారులకు బహుమతులు అందించారు. పన్సర్ మాజీ సర్పంచ్ నేనావత్ పార్వతీ మకట్లాల్ నాయక్ గ్రామ సర్పంచ్ నేనావత్ హనుమా ..క్రీడాల ద్వారా ఐక్యత క్రమశిక్షణ నాయకత్వం లక్షణాలు సాధనంగా ఉపయోగిస్తారు చేసినప్పుడు మార్గంలో ప్రయాణం కోసం మీ ముందుకు వస్తున్న క్రీడాకారులుగా గుర్తింపు పొందుతారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చెవ్వ నారాయణ యాదవ్ ఉప సర్పంచ్ నేనావత్ రేణుక మాతృనాయక్ నేనావత్ పంతు లాల్ నాయక్. చంద్రబాబు నాయక్ క్యాప్టెన్ రాజేందర్ నాయక్ .పాండు నాయక్. సరియా..హనుమ. నందు నాయక్. జంధర్ .రమేష్. శ్రీను. కృష్ణ. రాజు.మహేష్.బాబు . దీప్లా.శంకర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టిఐ సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతావత్ రమేష్



**ప్రజా దీవెన: దేవరకొండ :** సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గా కేతావత్ రమేష్ చందంపేట మండలం యాపలపాయ తండా గారిని నియమించిన సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ గారు... నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ గారికి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ....

సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రజలకు సేవ చేయడానికి తగినంత సమయం కేటాయించి ప్రచార్ సమితి ఆశయాలను ముందుకు తీసుకెళ్తారని అన్నారు

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నియోజవర్గ ప్రచార కార్యదర్శి సభవత్ గోవింద నాయక్, నేరేడుగుమ్ము మండల అధ్యక్షులు ఆంజనేయులు మరియు కొర్ర శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రసాని పాత్రలో 108 సిబ్బంది సమయస్ఫూర్తి



**ప్రజా దీవెన, కట్టంగూరు:** ప్రసవ నొప్పులతో బాధపడుతున్న ఓ గర్భిణికి 108 అంబులెన్స్ సిబ్బంది ఆపద్బాంధవులయ్యారు. ఆసుపత్రికి తరలించేలోపే నొప్పులు తీవ్రమవడంతో, సమయస్ఫూర్తితో వ్యవహరించి ఆమె ఇంటివద్దే సుఖప్రస వం చేశారు. కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామానికి చెందిన గద్దపాటి వెంకన్న భార్య ముస్కు ధనలక్ష్మి (24)కు రెండో కాన్పు నిమిత్తం పురిటినొప్పులు మొదలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. శాలిగౌరారం నుంచి వచ్చిన అంబులెన్స్ చేరుకునే సరికి ఆమె పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే ప్రసవం జరిగే అవకాశం ఉందని గుర్తించిన వైద్య సహాయకుడు రమేష్, వాహన చోదకుడు యాదగిరి ఆలస్యం చేయకుండా నిర్ణయం తీసుకున్నారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఇంట్లోనే సుఖప్రసవం చేయించారు. తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని సిబ్బంది తెలిపారు. అనంతరం తల్లీబిడ్డలను మెరుగైన వైద్యం కోసం నల్లగొండ మాతా--శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు. అత్యవసర సమయంలో ధైర్యంగా వ్యవహరించిన 108 సిబ్బందిని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

# అటవీ భూమిలో అక్రమంగా మట్టిని తరలింపుపై కఠిన చర్యలు

**సామాజిక కార్యకర్త ఉబ్బని రాజు**



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్లగొండ సమీపంలోని కట్టంగూరు మండలం బొల్లేపల్లి నాదీజ కాల్వ నుండి పెరిందేవి గూడెం నర్సన్న చె రువు వరకు ఉన్న అటవీ భూము లు, బశీచర భూములు సర్వే నెం బర్ 317, 318 ఽ 280 లో ఉన్న దాదాపు 110 ఎకరాల భూమిలో అక్రమంగా గుర్తు తెలియని వ్యక్తు లు రాత్రి సమయాల్లో జెసిబి పెద్ద పెద్ద యంత్రాల సహాయం తో మట్టి ని తరలింపు విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఉబ్బనీ రాజు డిమాండ్ చేశారు. దాదాపు 20 అడుగుల లోతు త్రవ్వి వందలకొద్దీ ట్రిప్పుల మట్టిని తరలించి 20 లక్షలలకు పై గా మట్టి అమ్ముకొని సొమ్ము చేసు కుంటున్నారు. ఇదే విషయం పై ఉ బ్బని రాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసి సొమ్ము చేసు కుంటున్న స్థానిక గ్రామస్థులపై ఆగ్ర హం వ్యక్తం చేసాడు, మూగ జంతు వులకు , పక్షులకు, పశుగ్రశం ఆవా సం లేకుండా అడవులను, బంచర భూమిని పర్యావరణాన్ని మొత్తం ధ్వంసం చేసి మట్టిని త్రవ్వి అక్కడ రాళ్లతో పెద్ద గుంతలు తవ్వి వది లే సారని దీనిపై సంబందించిన స్థానిక తహసీల్దార్ పర్యవేక్షణ చేసి ప్రభు త్వ భూమిని పర్యావరణాన్ని కా పాడాలని అన్నారు.

# ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** తెలం గాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభి వృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చబడుతున్న ఎస్సి స్టడీ సర్కిల్స్‌లో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల చే భర్తీ చేయబడే ఉద్యోగాలతో పాటు బ్యాంకింగ్ , అర్ అర్ బి , యస్ యస్ సి పోటీ పరీక్షల శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ట్లు రాష్ట్ర ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎ. నర్సింహారెడ్డి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా ఈ నెల 9వ తేదీ నుండి దరఖాస్తులు చేసుకావాలని సూచించారు. నల్గొండ జిల్లాకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసు కోవాలి అని నల్గొండ జిల్లా షెడ్యూ ల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి.శశికళ ఒక ప్రకటనలో తెలియజే శారు. ఈ స్టడీ సర్కిల్లలో ప్రవేశాలు పోటీ పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయటం జరు గుతుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీని గడువుగా నిర్ణయిం చారు. పరీక్ష యొక్క హాల్ టికెట్లు ఫిబ్రవరి 5వ తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చును. పోటీ పరీక్ష ఫి బ్రవరి 8 వ తారీకు ఆదివారం నాడు ఉదయం 11.00 గంటలు నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరుగుతుంది. శిక్షణ ఫిబ్రవరి 20, 2026 నుంచి మొదలై జూలై 19, 2026 న ముగుస్తుందని తెలిపారు.

యస్.సి., యస్.టి., బి.సి (బిసి-ఇ మరియు పిడబ్ల్యూడి) లకు చెందిన డిగ్రీ పరీక్షఅబశ్రీశ్రీ ఉత్తీర్ణులైన, సంవత్సరానికి మూడులక్షల లోపు కుటుంబ ఆదాయం కలిగిన అభ్య ర్థులు ఈ ప్రవేశ పరీక్షకై దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపా రు. కాబట్టి అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూ కులం సర్టిఫికెట్ , ఏప్రిల్ 1, 2025 తరువాత తీసిన ఆదాయం సర్టిఫికెట్ , డిగ్రీ సర్టిఫికె ట్, వయసును తెలిపే పదో తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్ మరియు సంతకం అంగవైకల్యం సర్టిఫికెట్ (వర్తించేవా రికి మాత్రమే) లను సిద్ధం చేసుకుని దరఖాస్తు చేసుకోగలరు. గతంలో స్టడీ సర్కిల్స్ లో 5 నెలల కోచింగ్ తీసుకున్న లేదా సివిల్ స ర్వీసెస్ స్టేట్ స్టడీ సర్కిల్ లో శిక్షణ పొందిన వారికి అర్హత లేదని గమ నించగలరు. ఇతర వివరాల కొరకు 8465035932, 9603167257, 9010895239 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# సీఎంవో కేంద్రంగానే ఘోస్ట్ మీడియాతో ఇలాంటి కుట్రలు

**మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి**




**ప్రజా దీవెన సూర్యాపేట:** రెండేళ్లలో రాజకీయల్లో అవాంఛ నీయ ఘటనలు చోటు చేసుకుంటు న్నాయని మాజీమంత్రి, సూర్యాపే ట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ప లు మీడియాలు, సోషల్ మీడియా లో వస్తున్న ప్రచారాలపై స్పందించి ఆదివారం సూర్యాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మా ట్లాడారు. కొంతమంది నాయకుల వ్యక్తిగత జీవిత హననానికి కొందరు పాల్పడుతున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో నే ఇలాంటి రాజకీయాలు మొదల య్యాయని ఆరోపించారు. ప్రతిపక్షా లపై ప్రయోగించిన అస్త్రాలు, ఇప్పు డు సొంత పార్టీ నేతలపై వాడుతు న్నారని ధ్వజమెత్తారు. వ్యక్తిగత ప్ర తిష్ట దెబ్బతినేలా కుట్రలు పన్నుతు న్నారని, డ్రామాలు చేయడం సరికా దన్నారు. అధికారులు, నాయకులు కలిసి నిజంగా ఎవరు కుట్రలు చేస్తు న్నారో పట్టుకోలేరా? అని ప్రశ్నించా రు. కుట్రల వెనకాల ఉన్న పెద్దలెవ రో తేల్చాలన్నారు. అసలు దొంగ ఎ వరో తెలిసినా కాంగ్రెస్ నాయకులు మీడియా ఎదుట డ్రామాలు చేస్తు న్నారని స్పష్టం చేశారు. మంత్రి కో మటిరెడ్డి వెంకటరెడ్డిపై జరుగుతు న్న కుట్రలపై ఆయన జాగ్రత్తగా ఉం డాల్సిందన్నారు. సీఎంవో, గాంధీ భవన్ కేంద్రంగానే ఘోస్ట్ మీడి యాతో ఇలాంటి కుట్రలు జరగుతు న్నాయని ఆరోపించారు. కుట్రలపై డీజీపీ, సీఎస్ చర్యలు తీసుకోకుం డా ఆపుతున్న పెద్దలు ఎవరని ప్ర శ్నించారు. కుటుంబాలను నాశనం చేసే కుట్రలు ఎవరిపై చేసినా తప్పే నని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ పై ఇ ష్టమొచ్చినట్లు మాట్లాడింది కాంగ్రెస్ నాయకులే కదా అని అన్నారు. ఇష్టానుసారం పిచ్చిరా తలు రా యించినప్పుడు సోయిలేదా? అన్ని ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులపై ఆరోపణలు వస్తే బాధ కలుగుతుందా? అని అన్నారు. మొ దటి నుంచి ఇలాంటి ఆరోపణలపై ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు చ ర్యలు తీసుకుంటే బాగుండేద న్నా రు. ఏపీ సీఎం చంద్రబాబునాయు డు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నా యని అన్నారు. రేవంత్రెడ్డి తన రాజకీయ అవ సరాల కోసం అమ్ము డుపోతున్నాడని విమర్శించారు. కృష్ణా, గోదా వరి జలాలను ఆంధ్రా కు దోచిపెడుతున్నారని ధ్వజమెత్తా రు. బనకచర్ల పేరు మార్చి నల్లమల సాగర్ అంటున్నారని స్పష్టం చేశా రు. ఏ పేరు పెట్టినా జరిగేది తెలం గాణ నీళ్ల దోపిడేనని అన్నారు.

# విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ప్రముఖ సాహితవేత్త ఎన్వీ రఘు వీర్ ప్రతాప్**



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ కార్పొ రేషన్ ఏర్పాటు చేయాలని ప్రముఖ సాహితీవేత్త, ఆటవీ శాఖ విశ్రాంత సూపరింటెండెంట్ ఎన్వీ రఘువీర్ ప్రతాప్ కోరారు. ఆదివారం నల్లగొం డ జిల్లాకేంద్రంలోని విశ్వబ్రాహ్మణ వసతి గృహంలో జరిగిన విశ్వబ్రా హ్మణ సేవా సంస్థ జిల్లా సర్వ సభ్య సమావేశానికి ఆయన ముఖ్య అ తిథిగా హాజరై మాట్లాడారు. విశ్వ బ్రాహ్మణుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్యంగా ఉండి ముందు కు సాగాల్సిన అవసరం ఉంద న్నా రు. సమాజంలో అన్ని వర్గాలకు కా వాల్సిన వస్తు సామగ్రిని తయారు చేసేది విశ్వబ్రాహ్మణులే అన్నారు. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ పేరుతో నడిచే సేవా కార్యక్రమాలు అద్భు తమని అభినందించారు. అనం తరం సేవా సంస్థ నూతన కమిటీని ఎన్ను కు న్నారు. అధ్యక్షుడిగా దా సోజు యాదగిరి, ప్రధాన కార్యద ర్శి గా పెండోట సోము, కోశాధికారిగా తరుణోజు భీష్మాచారిలను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అ ధికారిగా విశ్రాంత జాయింట్ కలెక్టర్, ఎంహెచ్ఆర్డి సలహాదా రుడు మారోజు నందకుమార్, పరిశీలకులుగా ఎన్వీ రఘు ప్రసాద్, కటకం వెంకటాచార్యులు వ్యవహ రించారు. కార్యక్రమంలో విశ్వబ్రా హ్మణ సేవా సంస్థ అధ్యక్షుడు దా సోం శ్రీనివాస్, సేవా సంస్థ గౌరవా ధ్యక్షుడు కొండోజు కృష్ణమాచారి, ఉ పాధ్యక్షుడు శ్రీపాద కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షుడు విశ్వనాథం, కూరె ళ్ల రమణాచారి, కాసోజు శంకరా చారి, సొల్లేటి కొండయ్య, పందిళ్ళ పల్లి బ్రహ్మాచారి, అందోజు కృష్ణ మా చారి, విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు అ సోసియేషన్ నల్లగొండ జిల్లా అధ్య క్షుడు అబ్బోజు మదనాచారి, ప్ర ధాన కార్యదర్శి బొడ్డుపల్లి రామకృష్ణ, చౌడోజు సైదాచారి, శోభా రా ణి, బ్రహ్మాచారి తదితరులు పాల్గొ న్నారు.

# ఆంధ్రప్రదేశ్ తరహాలో రాష్ట్రంలో బీసీ అట్రాసిటీ చట్టం అమలు


**బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏ సీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్**




**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** సమాజంలో ఈమధ్య కాలంలో తరచుగా బీసీలపై దాడులు జరిగి కులం పేరుతో కుల వృత్తుల ను,కులాలను తిడుతూ వేధింపు లకు గురిచేస్తున్న కారణంగా ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరహాలో తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే బీసీలకు రక్షణ చట్టం బీసీ అట్రాసి టీ రూపొందించి అమలుచేయాలని శు క్రవారం బిసి యువజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ యు వజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ కొన్ని బీసీ కులాలను కులాల పేరుతో దూషిస్తూ కించపరుస్తూ మాట్లాడుతున్నారన్నారు. అంతేకాకుండా ఈ మధ్యకాలంలో దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో కొన్ని కులాలను గ్రామ బహిష్కరణ చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని బీసీల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరహాలో తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం రూపొందించి బీసీ అట్రాసిటీ తీసుకువచ్చి అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోల్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, నల్గొండ పట్టణ అధ్యక్షుడు విశ్వనాధుల శివకుమార్, నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, కొడదల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి నా సం పూర్ణ సహకారం అందిస్తాం

**ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు**





**ప్రజా దీవెన, హైదరాబాద్:** జర్నలి స్టుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించడంలో, వారి సంక్షేమం కోసం తన వంతు సహకారం ఎల్ల వ్పుడూ ఉంటుందని కుత్బుల్లా పూ ర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మె ల్సీ శంబీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పీ విప్ శ్రీ కెపి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు లను వేర్వేరుగా ఆదివారం వారి నివాస కార్యాలయం వద్ద తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఖఔజే ఎ-143) కుత్బుల్లాపూర్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ లు అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని, ప్రజా సమస్యలను వెలికితీయడంలో వారు నిరంతరం శ్రమిస్తారని కొనియాడారు. నూతన కార్యవర్గం జర్నలిస్టుల అభివృద్ధికి, వారి అభ్యున్నతికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ భేటీలో పాల్గొన్న వారిలో యూనియన్రాష్ట్ర నాయకులు శివాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలేపాక వెంకట్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, కుత్బుల్లాపూర్ యూనియన్ నూతన గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, సహాయ కార్యదర్శులు జుట్టు సాయి, సూర్య చందర్, కార్యనిర్వాహక కార్యదర్శులు పెంటయ్య, సందీప్, కార్యవర్గ సభ్యులు శ్రీరామ రాజు, పి. శివ, నిరుడి శివ, రవీందర్ ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

# వడోదరలో జయకేతనం

## తొలి వన్డేలో న్యూజిలాండ్‌పై భారత్ విజయం







### కోహ్లీ సెంచరీ మిస్
### రాణించిన గిల్, అయ్యర్
### హర్షిత్ ఆల్‌రౌండ్ షో

**వడోదర:** కొత్త ఏడాది స్వదేశంలో న్యూజిలాండ్‌తో ఆదివారం నుంచి మొదలైన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ విజయంతో ప్రారంభించింది. తొలిసారి పురుషుల వన్డే సిరీస్‌కు వేదికైన వడోదరలోని బీసీఏ స్టేడియంలో జరిగిన తొలి వన్డేలో టీమ్‌ఇండియా 4 వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. కివీస్ నిర్దేశించిన 301 పరుగుల ఛేదనలో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' విరాట్ కోహ్లీ (91 బంతుల్లో 93, 8 ఫోర్లు, 1 సిక్స్) మరో క్లాస్ ఇన్నింగ్స్‌కు తోడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (71 బంతుల్లో 56, 3 ఫోర్లు, 2 సిక్సలు) వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (47 బంతుల్లో 49, 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించడంతో మరో ఓవర్ మిగిలుండగానే లక్ష్యాన్ని పూర్తిచేసింది.

హర్షిత్ రాణా ఆల్‌రౌండ్ షో (బ్యాట్‌తో 29, బంతితో 2/65)తో మెరిశాడు. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 300 రన్స్ చేసింది. డారిల్ మిచెల్ (71 బంతుల్లో 84, 5 ఫోర్లు, 3 సిక్సలు), హెన్రీ నికోల్స్ (69 బంతుల్లో 62, 8 ఫోర్లు), డెవాన్ కాన్వే (67 బంతుల్లో 56, 6 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీలతో కదం తొక్కారు. ఇరుజట్ల మధ్య రెండో వన్డే ఈ నెల 14న రాజ్‌కోట్‌లో జరుగుతుంది.

#### టాపార్డర్ సమిష్టిగా..

ఛేదనలో రోహిత్ శర్మ (26) మెరుపులు మెరిపించినా ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరంగా ఉండి రీఎంట్రీ ఇచ్చిన కెప్టెన్ గిల్ కూడా ప్రారంభంలో ఆచితూచి ఆడినా ఛేదనలో మొనగాడు కోహ్లీ మాత్రం తన భీకర ఫామ్‌ను కొనసాగిస్తూ అభిమానులను అలరించాడు. ఎదుర్కున్న మూడో బంతినే మిడాన్ దిశగా బౌండరీతో పరుగుల వేటను ఆరంభించిన అతడు.. క్రీజులో ఉన్నంతసేపూ అదే జోష్‌ను కొనసాగించాడు. క్రిస్టియన్ క్లార్క్ ఓవర్లో రెండు, ఆదిత్య ఓవర్లో రెండు బౌండరీలు బాదిన కోహ్లీ.. 44 బంతుల్లోనే తన కెరీర్‌లో 77వ ఫిఫ్టీని నమోదుచేశాడు.

ఆరంభంలో నెమ్మదిగా ఆడిన గిల్.. ఆతర్వాత వేగం పుంజుకున్నాడు. 66 బంతుల్లో అతడి హాఫ్ సెంచరీ పూర్తైంది. అయితే ఆ తర్వాత అతడు భారత సంతతి స్పిన్నర్ ఆదిత్య బౌలింగ్‌లో ఫిలిప్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరడంతో 118 పరుగుల రెండో వికెట్‌కు తెరపడింది. గిల్ స్థానంలో వచ్చిన అయ్యర్ కూడా జోరు కొనసాగించడంతో భారత్ లక్ష్యం వైపు వేగంగా సాగింది. అయితే కోహ్లీ శతకానికి 7 పరుగుల దూరంలో ఉండగా జెమీసన్ వరుస ఓవర్లలో భారత్‌కు షాకులిచ్చాడు. కోహ్లీతో పాటు జడేజా, అయ్యర్‌ను ఔట్ చేయడంతో అభిమానుల్లో కలవరం మొదలైంది. కానీ హర్షిత్, వాషింగ్టన్ (7లి) అండగా కేఎల్ రాహుల్ (29లి) లాంఛనాన్ని పూర్తిచేశాడు.

#### ఆరంభం అదిరినా..

అంతకుముందు టాస్ ఓడి మొదలు బ్యాటింగ్ చేసిన కివీస్‌కు మెరుగైన ఆరంభమే దక్కింది. ఆ జట్టు ఓపెనర్లు కాన్వే, నికోల్స్ తొలి వికెట్‌కు శతాధిక భాగస్వామ్యం (117) నెలకొల్పి శుభారంభం అందించినా మిడిలార్డర్ దానిని సద్వినియోగం చేసుకోలేకపోయింది. నిలకడగా ఆడిన ఈ ఇద్దరూ వాషింగ్టన్ వేసిన 20వ ఓవర్లో బౌండరీలతో అర్ధ శతకాలు సాధించారు. కానీ రాణా వరుస ఓవర్లలో నికోల్స్, కాన్వేను ఔట్ చేసి ఆ జట్టును దెబ్బకొట్టాడు.

సిరాజ్ కూడా యంగ్ (12)ను వెనక్కిపంపగా ప్రమాదకర ఫిలిప్స్ (12)ను కుల్దీప్ స్పిన్ మాయకు బలయ్యాడు. ఒకపక్క క్రమం తప్పకుండా వికెట్లు పడుతునా నిలకడగా ఆడిన మిచెల్.. 51 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. చివరి ఓవర్లలో అతడు ధాటిగా ఆడటంతో కివీస్.. భారత్ ఎదుట పోరాడగలిగే స్కోరును నిలపగలిగింది.

#### రోకోకు సన్మానం

మ్యాచ్ ప్రారంభానికి ముందు దిగ్గజ క్రికెటర్లు రోహిత్, కోహ్లీ ద్వయాన్ని బరోడా క్రికెట్ అసోసియేషన్, బీసీసీఐ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమానికి ఐసీసీ చైర్మన్ జై షా, బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ తదితరులు హాజరయ్యారు.

#### కోహ్లీ మరో రెండు ఘనతలు

అంతర్జాతీయ క్రికెట్‌లో రన్‌మిషీన్ కోహ్లీ మరో రెండు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. వడోదర వన్డేలో 26 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఉండగా ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 28 వేల పరుగుల మార్కును అందుకున్న క్రికెటర్‌గా అతడు రికార్డులకెక్కాడు. 624 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ ఈ ఘనత సాధించాడు. సచిన్ (644 ఇన్నింగ్స్), సంగక్కర (666) రికార్డులను కోహ్లీ అధిగమించాడు. అంతేగాక ఈ మ్యాచ్‌లో కోహ్లీ.. అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో సచిన్ (34,357) తర్వాత రెండో స్థానానికి (28,068) ఎగబాకి సంగక్కర (28,016)ను మూడో స్థానానికి నెట్టాడు.

#### సంక్షిప్త స్కోర్లు

న్యూజిలాండ్: 50 ఓవర్లలో 300/8 (మిచెల్ 84, నికోల్స్ 62, సిరాజ్ 2/40, ప్రసిద్ధ్ 2/60);

భారత్: 49 ఓవర్లలో 306/6 (కోహ్లీ 93, గిల్ 56, జెమీసన్ 4/41, ఆదిత్య 1/73)

# గెలుపు వాకిట బోల్తా..



### ఢిల్లీపై గుజరాత్ ఉత్కంఠ విజయం
### లీ, వోల్వార్ట్ మెరుపులు వృథా..
### డివైన్ ధనాధన్

ముంబై: ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) నాలుగో సీజన్‌ను ఓటమితో ప్రారంభించిన ఢిల్లీ క్యాపిటల్స్ తమ రెండో మ్యాచ్‌లో గెలుపువాకిట బోల్తా కొట్టింది. ఆదివారం ముంబై వేదికగా గుజరాత్ జెయింట్స్‌తో హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో క్యాపిటల్స్.. 210 పరుగుల రికార్డు ఛేదనలో గెలుపునకు చేరువగా వచ్చినా 4 పరుగుల తేడాతో పరాభవం పాలై టోర్నీలో వరుసగా రెండో ఓటమిని మూటగట్టుకుంది.

భారీ స్కోర్లు నమోదైన పోరులో జెయింట్స్ నిర్దేశించిన 210 పరుగుల ఛేదనలో క్యాపిటల్స్.. 20 ఓవర్లలో 205/5 వద్దే ఆగిపోయింది. లిజెల్లె లీ (54 బంతుల్లో 86, 12 ఫోర్లు, 3 సిక్సర్లు), లారా వోల్వార్ట్ (38 బంతుల్లో 77, 9 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపులు మెరిపించినా కీలక సమయంలో వికెట్లు కోల్పోయిన ఆ జట్టు మూల్యం చెల్లించుకుంది. ఆఖరి ఓవర్లో ఢిల్లీ విజయానికి 7 పరుగులు అవసరమవగా.. క్రీజులో వోల్వార్ట్, జెమీమా (15) క్రీజులో ఉన్నా డివైన్ 2 పరుగులే ఇచ్చి ఆ ఇద్దరినీ ఔట్ చేసి క్యాపిటల్స్ ఆశలపై నీళ్లు చల్లింది.

అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన జెయింట్స్ తరపున ఓపెనర్ సోఫీ డివైన్ (42 బంతుల్లో 95, 7 ఫోర్లు, 8 సిక్సలు), ఆష్లీ గార్డ్‌నర్ (26 బంతుల్లో 49, 4 ఫోర్లు, 3 సిక్సలు) విధ్వంసకర ఆటతో నిర్ణీత ఓవర్లలో ఆ జట్టు 209 రన్స్‌కు ఆలౌట్ అయింది. డబ్ల్యూపీఎల్ కెరీర్‌లో రెండో మ్యాచ్ ఆడుతున్న ఢిల్లీ బౌలర్ నందిని శర్మ (5/33) హ్యాట్రిక్ నమోదుచేయడం విశేషం.

#### సంక్షిప్త స్కోర్లు

గుజరాత్: 20 ఓవర్లలో 209 (డివైన్ 95, గార్డ్‌నర్ 49, నందిని 5/33, చరణి 2/42);

ఢిల్లీ: 20 ఓవర్లలో 205/5 (లీ 86, వోల్వార్ట్ 77, డివైన్ 2/21, రాజేశ్వరి 2/34)



# వన్డే సిరీస్‌కు పంత్ దూరం

వడోదర: టీమ్‌ఇండి యా వికెట్‌కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్‌ను గాయాలు వేధిస్తున్నాయి. నిరుడు ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ సందర్భంగా గాయపడి సుమారు 4 నెలల పాటు ఆటకు దూరమై దక్షిణాఫ్రికా సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చిన అతడు.. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ఎంపికైనా మళ్లీ గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు. శనివారం వడోదరలో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న పంత్.. పొట్ట కింది భాగంలో నొప్పితో విలవిల్లాడటంతో అతడిని హుటాహుటిన దవాఖానకు తీసుకెళ్లారు. అతడి స్థానాన్ని ధ్రువ్ జురెల్ భర్తీ చేశాడు.

# సబలెంక, మెద్వెదెవ్‌కు టైటిల్



బ్రిస్బేన్: ప్రతిష్టాత్మక ఆస్ట్రేలియా ఓపెన్‌కు ముందు సన్నాహకంగా జరిగిన బ్రిస్బేన్ ఫైనల్ ఇంటర్నేషనల్‌లో టాప్ సీడ్ అరీనా సబలెంక వరుసగా రెండో ఏడాది టైటిల్ గెలిచింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్స్‌లో ఈ బెలారస్ అమ్మాయి.. 6-4, 6-3తో మార్టా కొస్ట్యుక్ (ఉక్రెయిన్)ను చిత్తు చేసి టైటిల్‌ను నిలబెట్టుకుంది.

పురుషుల విభాగంలో డేనిల్ మెద్వెదెవ్.. 6-2, 7-6 (7/1)తో బ్రాండన్ నకషిమ (అమెరికా)ను ఓడించి విజేతగా నిలిచాడు.

# ఎస్‌జీ పైపర్స్‌దే హీరో ట్రోఫీ

రాంచీ: మహిళల హాకీ ఇండియా లీగ్ రెండో ఎడిషన్‌ను ఢిల్లీ ఎస్‌జీ పైపర్స్ జట్టు సొంతం చేసుకుంది. రాంచీలో శనివారం రాత్రి జరిగిన ఫైనల్‌లో ఎస్‌జీ.. 3-2 (షూటౌట్)తో శ్రాచి బెంగాల్ టైగర్స్‌పై విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకుంది. నిర్ణీత సమయంలో 1-1తో స్కోర్లు సమమైనప్పటికీ షూటౌట్ ద్వారా తేలిన ఫలితంలో ఎస్‌జీ పైపర్స్ అదరగొట్టింది.

విజేతలకు రూ. 1.5 కోట్ల క్యాష్‌ప్రైజ్ దక్కగా రన్నరప్‌నకు కోటి రూపాయలు, మూడో స్థానంలో నిలిచిన రాంచీకి రూ. 50 లక్షల నగదు బహుమానం దక్కింది.



# చిత్ర పరిశ్రమకు గుడ్ న్యూస్..


## త్వరలో నంది అవార్డుల ప్రధానోత్సవం..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఇచ్చే అత్యంత ప్రతిష్టాత్మకమైన వార్షిక అవార్డులు. ఉత్తమ చిత్రాలు, ఉత్తమ నటీనటులు, సాంకేతిక నిపుణులను గుర్తించి వారికి బంగారు, రజత, కాంస్య, తామ్ర నంది పురస్కారాలను ప్రభుత్వం అందజేస్తూ ఉంటుంది. ఇకపోతే 1964లో ఈ నంది అవార్డుల ప్రధానోత్సవం ప్రారంభం అయింది. దాదాపు 50 సంవత్సరాలు ఈ పరంపర కొనసాగింది. 2014, 2015, 2016 సంవత్సరాలకు గానూ 2017లో ఈ నంది అవార్డులను ప్రకటించారు. ఆ తర్వాత నంది అవార్డుల ప్రధానం పై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. నిజానికి 2024లో అవార్డుల ప్రధానోత్సవం ఉంటుంది అని ప్రభుత్వం ప్రకటించింది. కానీ మళ్ళీ ఆ ఊసు ఎత్తకపోవడం గమనార్హం. తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత గౌరవప్రదమైన అవార్డులలో ఒకటిగా నిలిచిన ఈ నంది అవార్డులను.. 2017 తర్వాత ప్రకటించకపోవడంతో నటీనటులలో నిరుత్సాహం పెరిగిపోయింది అనే కామెంట్లు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఇకపోతే ఇప్పటివరకు నంది అవార్డులు ప్రకటించిన జాబితాలో అత్యధిక నంది అవార్డులు అందుకున్న నటులలో నాగార్జున మొదటి స్థానంలో నిలిచారు. ఉత్తమ నటుడిగా 4, నిర్మాతగా 5 అవార్డులు అందుకున్నారు. ఆ తర్వాత 8 నంది పురస్కారాలతో మహేష్ బాబు, ఏడు నంది పురస్కారాలతో వెంకటేష్, జగపతిబాబు , మూడు నంది పురస్కారాలతో చిరంజీవి, కమలహాసన్, బాలకృష్ణ ఆయా స్థానాలలో నిలిచారు. ఇక 2016లో చివరిగా జూనియర్ ఎన్టీఆర్ బెస్ట్ యాక్టర్ గా నాన్నకు ప్రేమతో అనే సినిమాకు గాను అవార్డును అందుకున్నారు.. ఇక అప్పటి నుంచి మళ్లీ అవార్డులను ప్రకటించలేదు.. ఈ నంది అవార్డుల కోసం తెలుగు సినీ పరిశ్రమ ఎంతగానో ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ తెలుగు సినీ పరిశ్రమకు త్వరలో నంది అవార్డుల ప్రధానం జరుగుతుంది అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. విజయవాడలోని పున్నమి ఘాట్ వేదికగా మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఆవకాయ – అమరావతి ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన త్వరలో రాష్ట్రంలో నంది నాటకోత్సవాలను నిర్వహించడంతోపాటు నంది అవార్డులను కూడా ప్రధానం చేస్తామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.. ఇకపోతే దాదాపు గత 8 సంవత్సరాలకు పైగా నిలిచిపోయిన ఈ నంది అవార్డుల ప్రధానోత్సవం ఈ ఏడాది ప్రారంభం కాబోతోందని మంత్రి చెప్పడంతో అటు సినీ పరిశ్రమతో పాటు నటీనటులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తమ నటీనటులను మొదలుకొని ఉత్తమ చిత్రాలు, ఉత్తమ టెక్నీషియన్లు ఇలా పలు విభాగాలలో ఈ నంది అవార్డులను అందిస్తారు.



# చిరంజీవి సినిమాకు కోర్టు రక్షణ..

## స్పందించిన విజయ్ దేవరకొండ



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాపై వ్యవస్థీకృత నెగెటివ్ ప్రచారాన్ని అడ్డుకుంటూ కోర్టు ఇచ్చిన తీర్పుపై యంగ్ హీరో విజయ్ దేవరకొండ స్పందించారు. ఈ పరిణామంపై కొంత సంతోషంగా, కొంత విచారంగా ఉందంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. టికెటింగ్ ప్లాట్‌ఫామ్‌లలో సినిమాపై దురుద్దేశపూర్వక రేటింగ్‌లు, సమీక్షలను నిరోధించేలా కోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకర వర ప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా విజయ్ దేవరకొండ ఒక పోస్ట్ పెట్టారు. "ఈ వార్త చూడగానే సంతోషం, బాధ రెండూ కలిగాయి. ఎంతోమంది కష్టం, కలలు, డబ్బు దీనివల్ల రక్షించబడుతున్నందుకు సంతోషంగా ఉంది. కానీ మనవాళ్లే ఇలాంటి సమస్యలు సృష్టిస్తున్నారనే వాస్తవం బాధ కలిగిస్తోంది" అని పేర్కొన్నారు.తన 'డియర్ కామ్రేడ్ల సినిమా విడుదల సమయం నుంచే ఇలాంటి ఆర్గనైజ్డ్ దాడులను గమనిస్తున్నానని విజయ్ గుర్తుచేశారు. "ఇన్నాళ్లూ నా గొంతు ఎవరికీ వినిపించలేదు. మంచి సినిమాను ఎవరూ ఆపలేరని నాకు చెప్పారు. కానీ నాతో సినిమా తీసే ప్రతి నిర్మాత, దర్శకుడికి ఈ సమస్య తీవ్రత ఏంటో తర్వాత అర్థమవుతుంది. ఇలాంటి పనులు చేసేవాళ్లు ఎలాంటి వాళ్లా అని ఎన్నో రాత్రులు నిద్రలేకుండా ఆలోచించాను" అని తన ఆవేదనను వెల్లడించారు."మెగాస్టార్ అంతటి పెద్ద, శక్తివంతమైన నటుడి సినిమాకే ఇలాంటి ముప్పు రావడాన్ని ఇప్పుడు కోర్టు గుర్తించడం సంతోషంగా ఉంది. ఇది సమస్యను పూర్తిగా పరిష్కరించకపోయినా, ఒక ఆందోళన తగ్గుతుంది" అని విజయ్ తన పోస్ట్‌లో తెలిపారు. ఈ సంక్రాంతికి వస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో పాటు అన్ని చిత్రాలు బాగా ఆడాలని ఆయన ఆకాంక్షించారు.



# దీపికకు స్పిరిట్ బ్యూటీ మరో షాక్ ఇచ్చిందా?

బాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ త్రిప్తి దిమ్రి. రణ్‌బీర్ కపూర్ 'యానిమల్' మూవీతో పాపులారిటీని సొంతం చేసుకున్న త్రిప్తి ఈ మూవీతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాతో వచ్చిన క్రేజ్‌తో బాలీవుడ్ లో వరుస క్రేజీ ప్రాజెక్టలలో నటిస్తూ టాప్‌లో ట్రెండ్ అవుతోంది. ప్రస్తుతం తెలుగులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిసి నటిస్తోంది. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగ అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మూవీ 'స్పిరిట్'. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ మూవీలో తనకు జోడీగా త్రిప్తి దిమ్రి నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన డైలాగ్ టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. దీనిపైనే త్రిప్తి భారీ ఆశలు పెట్టుకుందట. సందీప్ 'యానిమల్'లో త్రిప్తి సెకండ్ హీరోయిన్‌గా కీ రోల్ పోషించడం, ఆ క్యారెక్టర్ క్లిక్ కావడం..త్రిప్తికి మంచి మైలేజ్‌ని అందించడం తెలిసిందే. దాని తరువాత మెయిన్ లీడ్‌గా సందీప్ తనకు ప్రమోషన్ ఇచ్చి 'స్పిరిట్' కోసం దించేశాడు. దీంతో తనకిది బిగ్ బ్రేక్ మూవీ కాబోతోందని బాలీవుడ్ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ జరుగుతోంది. వచ్చే ఏడాది భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సందీప్ రెడ్డి వంగ ప్లాన్ చేస్తున్నాడు. ప్రభాస్ ఫస్ట్ టైమ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తుండటంతో దీనిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే త్రిప్తి దిమ్రి ..క్రేజీ స్టార్ దీపకా పదుకోన్‌కు డబుల్ షాక్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. ఇంతకు ముందు 'స్పిరిట్' కోసం దీపికని అనుకున్నారు. అయితే పని గంటలు, రెమ్యునరేషన్, క్రియేటివ్ డిఫరెన్సెస్ కారణంగా ఈ ప్రాజెక్ట్ నుంచి దీపిక తప్పుకుంది. దాంతో సందీప్ రెడ్డి వంగ తన స్థానంలో త్రిప్తి దిమ్రిని ఈ ప్రాజెక్ట్ లోకి తీసుకొచ్చాడు. ఇక దీనికి ముందు కూడా దీపిక మరోఆఫర్‌ని త్రిప్తి గ్రాబ్ చేసింది. అదే 'ఓ రోమియో'. విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో సాజిద్ నదియావాలా నిర్మిస్తున్న మూవీ ఇది. ఇందులో షాహీద్ కపూర్ హీరోగా నటిస్తున్నాడు. స్వాతంత్రానంతరం ముంబాయిలో మొదలైన అండర్ వరల్డ్ కార్యకలాపాల నేపథ్యంలో సాగే లవ్‌స్టోరీగా దీన్ని విశాల్ భరద్వాజ్ తెరకెక్కిస్తున్నాడు. షాహీద్‌కు జోడీగా ముందు దీపకనే అనుకున్నారట. అది లేడీ గ్యాంగ్‌స్టర్ క్యారెక్టర్. దీనికి చాలా వరకు శారీరకంగా రిస్క్ చేయాలట. అయితే దీపికకున్న హెల్త్ ప్రాబ్లమ్స్ కారణంగా తను శారీరక ఒత్తిడికి గురయ్యే విషయాలకు దూరంగా ఉండాలని సూచించారట. దీంతో డాక్లర్ల సలహా మేరకు దీపిక 'ఓ రోమియో' ప్రాజెక్ట్ నుంచి తప్పుకుందని, తన స్థానంలో త్రిప్తిని తీసుకున్నారని తెలిసింది. దీంతో దీపిక రెండు ప్రాజెక్టలని త్రిప్తి దిమ్రి సొంతం చేసుకుందని సోషల్ మీడియాలో అభిమానులు కామెంట్‌లు చేస్తున్నారు. షాహీద్‌తో కలిసి త్రిప్తి దిమ్రి నటించిన 'ఓ రోమియో' ఫిబ్రవరి 13న భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే విడుదల చేసిన టీజర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది.

# రుక్మిణిలో ఇన్నో వేరియేషన్స్..!

సౌత్ లో ప్రస్తుతం సూపర్ ఫాంలో ఉన్న భామ రుక్మిణి వసంత్. సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయిన ఈ అమ్మడు ఆ తర్వాత వరుస స్టార్ ఛాన్స్ లను అందుకుంటుంది. కాంతారా చాప్టర్ 1 లో తన రోల్ తో ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది ఈ అమ్మడు. కాంతారా 1 తో రుక్మిణి వసంత్ సత్తా చాటగా ఆమె క్రేజ్ మరింత పాపులర్ అయ్యింది. అందుకే అమ్మడికి వరుస ఛాన్స్ లు ఇస్తున్నారు. ఐతే రుక్మిణి వసంత్ ప్రస్తుతం ఎన్ టీ ఆర్ డ్రాగన్ సినిమాలో ఛాన్స్ పట్టేసింది. ఆ సినిమాతో అమ్మడు ఒక రేంజ్ లో క్రేజ్ తెచ్చుకునే ఛాన్స్ ఉంది. రుక్మిణి వసంత్ యష్ తో టాక్సిక్ సినిమా ఛాన్స్ అందుకుంది. డ్రాగన్ లో తన లుక్ ఎలా ఉంటుందో తెలియదు కానీ యష్ టాక్సిక్ సినిమాలో రుక్మిణి వసంత్ గ్లామర్ రోల్ లో కనిపిస్తుంది. రుక్మిణి వసంత్ సప్త సాగరాలు దాటిలో ప్రేమికురాలిగా.. కాంతారా చాప్టర్ 1లో ఒక డిఫరెంట్ రోల్ చేయగా టాక్సిక్ సినిమాలో ఆమె ఇదివరకు ఎప్పుడు లేని విధంగా గ్లామర్ రోల్ తో మెస్మరైజ్ చేయనుంది. రుక్మిణి వసంత్ లో ఈ వేరియేషన్స్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తున్నాయి. రుక్మిణి ఇప్పటికే సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఏర్పరచుకోగా రాబోతున్న ఈ సినిమాలతో మళ్లీ అదరగొట్టే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. రుక్మిణి వసంత్ ఒక ప్లానింగ్ ప్రకారంగానే కెరీర్ కొనసాగిస్తుందని చెప్పొచ్చు. తప్పకుండా అమ్మడు సౌత్ లో టాప్ ప్లేస్ కైవసం చేసుకునేలా ఉంది. మొన్నటిదాకా నేషనల్ క్రష్ గా రష్మిక మందన్న ఉండగా ఇప్పుడు ఆ ప్లేస్ లో రుక్మిణి వసంత్ పేరు మారు మోగిపోతుంది. తెలుగులో ఇప్పటికే స్టార్ ఛాన్స్ లతో దూసుకెళ్తున్న అమ్మడు నెక్స్ట్ రాబోయే సినిమాలతో కూడా తన సత్తా చాటేలా ఉంది. ఇచ్చిన పాత్రకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తూ అదరగొట్టేస్తున్న అమ్మడు రాబోయే ఐదారేళ్ల కెరీర్ లో టాప్ రేంజ్ కొనసాగించేలా ఉంది. రుక్మిణితో పాటు మిగతా భామలంతా కూడా ప్రయత్నిస్తున్నా ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో ఎక్కువగా సెర్చ్ చేస్తున్న హీరోయిన్‌గా రుక్మిణి అదరగొట్టేస్తుంది. తారక్ సినిమానే కాదు నెక్స్ట్ చరణ్ తో కూడా అమ్మడు జత కట్టే ఛాన్స్ లు ఉన్నాయని తెలుస్తుంది. సో క్యారెక్టర్ డిమాండ్ చేస్తే రుక్మిణి వసంత్ యాక్టింగ్ తోనే కాదు గ్లామర్ సైడ్ కూడా ఓపెన్ అయ్యి ఇంప్రెస్ చేసేలా ఉంది. మరి రుక్మిణి ఈ వేరియేషన్స్ ఎంతమేరకు అమ్మడికి ప్లస్ అవుతాయన్నది చూడాలి.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA